మా అక్షరాలు - నిజాల నిష్పక్షికలు
# ప్రజా మంటలు
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 75 వెల - రూ 5:00
తెలంగాణ జాతీయ దినపత్రిక
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## ఆంధ్రా సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు


- ఫోన్‌చేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన తెలంగాణ సీఎం
- విభజన హామీలపై కలిసి పనిచేద్దామని సూచన
- ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆకాంక్ష



హైదరాబాద్ (ప్రజా మంటలు): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు సిఎం రేవంత్ రెడ్డి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న తరుణంలో రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని రేవంత్ ఆకాంక్షించారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న విభజన సమస్యలను పరిష్కారానికి సహకరించాలని మిగతా 2లో..

# మోదీ సర్కారుకు తప్పని కొత్త తలనొప్పులు

- (జేడీయూ) నితీశ్‌పార్టీ కొత్త డిమాండ్లు తెరపైకి..
- బిహార్‌కు ప్రత్యేక హోదా, దేశవ్యాప్త కులగణన వంటి అంశాలూ తెరపైకి..
- అగ్నిపథ్ స్కీంను సమీక్షించాల్సిందే..



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఎన్నికల వేళ ఉత్తరాదిన బాగా చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ స్కీమ్‌పై అప్పట్లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి.ఎన్నికల వేళ విపక్షాలు సైతం దీన్ని ప్రచార అస్త్రంగా వాడుకున్నాయి. ఇప్పుడు మూడోసారి తెదేపా, జేడీయూ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటుచేయబోతున్న భాజపా సర్కారుకు నీతీశ్ పార్టీ నుంచి అప్పుడే డిమాండ్లు మొదలయ్యాయి. అగ్నిపథ్ స్కీమ్‌ను సమీక్షించాలని ఆ పార్టీ సీనియర్ నేత కేసీ త్యాగి ఓ టీవీ ఛానెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అగ్నిపథ్ స్కీమ్ గురించి పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని కేసీ త్యాగి అన్నారు. ఈ స్కీమ్‌ను చాలామంది వ్యతిరేకించారని, ఎన్నికల్లోనూ దాని ప్రభావం పడిందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంతో తాము ఘర్షణ పడాలనుకుకోవడం లేదని పేర్కొంటూనే.. ఈ స్కీమ్‌ను తీసుకొచ్చినప్పుడే సాయుధ దళాలకు చెందిన కుటుంబాలు వ్యతిరేకించిన విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల వేళ ఆయా కుటుంబాలు నిరసనలు తెలియజేశారని గుర్తు చేశారు. కాబట్టి దీనిపై చర్చించాల్సిన అవసరం ఉందని త్యాగి అన్నారు. దీంతో పాటు బిహార్‌కు ప్రత్యేక హోదా, దేశవ్యాప్త కులగణన వంటి అంశాలను తెరపైకి తెస్తోంది.డిఫెన్స్ బిల్లును తగ్గించుకునేందుకు కేంద్రం 2022లో అగ్నిపథ్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ స్కీమ్ అగ్నివీర్‌లుగా ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికైనవారు నాలుగేళ్లపాటు పనిచేయాల్సి ఉంటుంది. ఇందులో 25 శాతం మంది మాత్రమే మరో 15 ఏళ్లు పని చేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ స్కీమ్ తీసుకొచ్చినప్పుడు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ముందు ఓ సందర్భంలో రాజ్‌నాథ్ సింగ్ కూడా అగ్నిపథ్ నియామక పథకంలో అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టంచేశారు. పథకంలో లోటుపాట్లుంటే సరిదిద్దుతామని వ్యాఖ్యానించారు. దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ హడావిడి దేశరాజధాని మిగతా 2లో..

## లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ ?

- ఆయన ఎంపికకే మొగ్గు చూపుతున్న కాంగ్రెస్ ఎంపీలు



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): ఊహించని రీతిలో ప్రతిపక్ష కూటమి పుంజుకోవడం వల్ల దేశ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మొగ్గు పూర్తిగా బీజేపీపై వైపే ఉంటుందని అనుకున్నా ప్రతిపక్షాలూ గట్టిగానే నిలబడ్డాయి. ఇండియా కూటమితో కాంగ్రెస్ అనూహ్యంగా బలపడింది. 99 స్థానాలు సాధించి అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. ఈ క్రమంలో లోక్‌సబలో ప్రతిపక్ష నేత ఎవర్న చర్చ సాగుతోంది. ఈ మేరకు ఇండీ కూటమిలో సంప్రదింపులు, చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఎవరుంటారన్న చర్చ ఇండీ కూటమిలో మొదలైంది. మొత్తం సేనను ముందుండి నడిపించిన రాహుల్ గాంధీకీ ఆ అవకాశం దక్కవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. బీజేపీ తరవాత ఎక్కువ సీట్లు వచ్చింది మిగతా 2లో..

## స్టాక్‌మార్కెట్‌లో భారీస్కామ్

- జేపీసీతో విచారణ జరిపించాలి
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): స్కాక్ మార్కెట్ల స్కాంపై జేపీసీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. జూన్ 3న స్టాక్ మార్కెట్లు స్టాక్ మార్కెట్లు పెరుగుతాయని హోంమంత్రి చెప్పారని.. ఈ విషయం ఆయనకు మిగతా 2లో..

## గాజాలో పాఠశాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడి

- 33 మంది మృతి!



గాజా (ప్రజా మంటలు): గాజాలో వేలాదిమంది అమాయకుల మరణాలకు కారణమవుతోందని ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతోన్నా.. ఇజ్రాయెల్ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా సెంట్రల్ గాజాలోని ఓ పాఠశాల భవనంపై జరిపిన వైమానిక దాడిలో.. అక్కడ తలదాచుకుంటున్న 33 మంది పౌరులు మృతి చెందారు. వారిలో మిగతా 2లో..



## భవిష్యత్తు అంతా బీజేపీదే

2లో..

## ఢిల్లీకి క్యూ కట్టిన ఎంపీలు, సీఎంలు..

- ఏడ్డీయే పక్ష నేతగా మోదీ ఎన్నికయ్యే అవకాశం
- కేబినెట్ కూర్పుపై భాజపా కీలక భేటీ
- మోదీ ప్రమాణస్వీకార మహోత్సవానికి విదేశీ నేతలు



2లో..




ఎమ్మెల్సీ ఎన్నికల్లో

## తీన్మార్ ముందంజ

- కొనసాగుతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ కౌంటింగ్

నల్గొండ (ప్రజా మంటలు): వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు రెండో రౌండ్ పూర్తయింది. మొదటి రౌండ్‌లో 7,670 ఓట్ల ఆధిక్యంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న.. రెండో రౌండ్‌లోనూ లీడ్‌లో కొనసాగారు. మిగతా 2లో..

## ప్రజా నాడి




## కంగనా రనౌత్ చెంప ఛెడేల్

- రైతులను టెర్రరిస్టు అంటావా..
- ఏయిర్‌పోర్టులో భాజపా ఎంపీకి పరాభవం

చండీగఢ్ (ప్రజా మంటలు): బాలీవుడ్ నటి, లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన కంగనా రనౌత్‌కు చేదు అనుభవం ఎదురైంది. చండీగఢ్ విమానాశ్రయంలో సీఐఎస్‌ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ ఆమెను చెంపదెబ్బ కొట్టారు.ఈ షాకింగ్ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గురువారం మధ్యాహ్నం ఢిల్లీకి బయల్దేరిన కంగన.. విమానం మిగతా 2లో..



## దంచికొట్టిన వర్షం..



- చురుకుగా రుతుపవనాలు
- తెలంగాణలో వర్షాలు ప్రారంభం
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- హైదరాబాద్‌లో భారీ వర్షం..

హైదరాబాద్, (ప్రజా మంటలు): నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ఈనెల 3న రాష్ట్రంలోని ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..ప్రస్తుతం తెలంగాణ లోని నారాయణపేట, ఆంధ్రపదేశ్‌లోని నర్సాపూర్ గుండా రుతుపవనాలు కదులుతున్నట్లు చెప్పింది. 3 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని, కదలికలు ఇదే తరహాలో ఉంటే వారం రోజుల్లో రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాలకు వ్యాపిస్తాయని అంచనా వేస్తోంది. దీని కారణంగా పలుజిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా రుతుపవనాలు వ్యాపిస్తున్నాయి. మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

## మోదీ సర్కారుకు తప్పని కొత్త తలనొప్పులు

హస్తినలో రాజకీయ వాతావరణం హడావిడి కనిపిస్తోంది. ఎన్‌డిఏ నేతల రాక, గెలిచిన ఎంపిలంతా ఢిల్లీకి చేరుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ముందు శుక్రవారం బిజెపి ఎంపిలతో మోడీ భేటీ కానున్నారు. అలాగే ఎన్‌డిఏ పక్ష ఎంపీలతోనూ వేరుగా భేటీ కానున్నారు. వీరంతా కలిసి మోడీని నేతగా ఎన్నుకున్న తరవాత, ఎన్‌డిఏ నేతలతో కలసి మోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మను కలుసుకుంటారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి కోరుతూ లేఖను అందచేస్తారు. ఈ క్రమంలో 8న మోడీ ప్రమాణస్వీకారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్‌డిఏ కూటమి పార్టీలతో కలసి బిజెపి మరోమారు అధికారం చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కూటమిలో భాగస్వామ్య పార్టీలైన టిడిపి, జెడియు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారాయి. ఈ పార్టీలు తమ ప్రధాన డిమాండ్లను మోడీ ముందుంచినట్లు తెలుస్తోంది. అధికారికంగా బయటకు వెల్లడించనప్పటికీ బుధవారం జరిగిన ఎన్‌డిఎ సమావేశంలో మిత్రపక్ష పార్టీలు పదవుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, కీలక శాఖలను తమకు కేటాయించాలని డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. కాగా, ఎన్‌డిఏ కూటమిలో 16 ఎంపీ సీట్లు గెలిచి కీలకంగా మారిన టిడిపి.. కొత్త ప్రభుత్వంలో ఐదు మంత్రి పదవులను ఆశిస్తున్నట్లు సమాచారం. లోక్‌సభ స్పీకర్, ఆర్థికశాఖ సహాయమంత్రి పదవులతో సహా ఐదు మంత్రిపదవులను డిమాండ్ చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అలాగే రోడ్లు, పంచాయతీరాజ్, ఆరోగ్యం, విద్య వంటి కీలకమైన శాఖలపై టిడిపి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ శాఖల్లో కూడా టిడిపి మంత్రి పదవులను కోరే అవకాశముందని వార్తలొస్తున్నాయి. బీహార్‌లో 12 సీట్లు గెలుచుకున్న జెడియు కొత్త ప్రభుత్వంలో రైల్వే మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కర్ణాటకలో జెడిఎస్ పార్టీ రెండు ఎంపి సీట్లే గెలిచింది. ఈ పార్టీ వ్యవసాయ శాఖపై దృష్టిపెట్టినట్లు వార్తలొస్తున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో సరైన మెజార్టీ బీజేపీకి రాలేదు.. దీంతో కూటమి పార్టీలైన టీడీపీ, జేడీయూ మద్దతు చాలా కీలకం.. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు సహకరిస్తే మాకేంటి అని ప్రాంతీయ పార్టీలు తమ డిమాండ్లను ముందుంచే అవకాశాలు వినిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు పార్లమెంట్‌లో ఎన్డీయే ఎంపీల సమావేశం ఏర్పాటు చేశారు. బీజేపీ ఎంపీలంతా ఢిల్లీకి రానున్నారు. ఈ రాత్రికి బీజేపీ సీఎంలు, డిప్యూటీ సీఎంలు అందరూ ఢిల్లీకి రానున్నారు. అయితే గురువారం జనతాదళ్ ముఖ్య నేత కేసీ త్యాగి మీడియాతో మాట్లాడుతూ.. ఆ పార్టీ డిమాండ్స్ గురించి ప్రస్తావించాడు. జేడీయూ పూర్తి సపోర్ట్ బీజేపీకి ఉంది.. స్పెషల్ షరతులు ఏం లేవు, కానీ అగ్నిపథ్ పథకంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉంది.. ఆ స్కీంపై కేంద్ర ప్రభుత్వం, రక్షణశాఖ ఒకసారి సమీక్షించాలని కోరారు. అలాగే బీహార్ కు స్పెషల్ స్టేటస్ అనేది ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్, అది జేడీయూ నాయకుల మనసులో ఉన్న కోరికని ఆయన చెప్పుకొచ్చాడు. అటు టీడీపీ పార్టీ వర్గాలు కూడా బీజేపీకి మద్దతు ఇస్తే వచ్చే ప్రతిఫలం గురించి చర్చిస్తున్నారు. ఐటీ, విద్యాశాఖ లాంటి నాలుగు కీలక కేంద్ర మంత్రి పదవులను టీడీపీ పార్టీ డిమాండ్ చేస్తోందని సమాచారం.. ఇరు పార్టీలు ఈ కింద డిమాండ్లను బీజేపీ ముందు ఉంచుతాయని ఆయా పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇదిలావుంటే హస్తినకు బీజేపీ నేతలు వెళుతున్నారు. ఎంపీలుగా విజయం సాధించిన తెలంగాణ ఎంపిలు బండి సంజయ్, డీకే అరుణ, రఘునందనరావు తదితరులు ఢిల్లీకి వెళు తున్న వారిలో ఉన్నారు. నేడు ఢిల్లీలో ఎన్డీఏ ఎంపీల సమావేశం జరగనుంది. బీజేపీ ఎంపీలు సమావేశానికి హాజరుకానుంది. ఇప్పటికే ఢిల్లీలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. ప్రస్తుతం మోదీ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఎంపీలుగా గెలుపొందిన పార్టీ నేతలతో ప్రధాని మోదీ సమావేశం కానున్నారు. అనంతరం తర్వాత మిత్రపక్షాల నేతలు వేరుగా భేటీ అవుతారు. మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలి.. ఏ పార్టీకి ఎన్ని పదవులివ్వాలో చర్చిస్తారు. రాజకీయ అనిశ్చితికి ఆస్కారం లేకుండా త్వరగా ఈ ప్రక్రియ ముగించాలని చంద్రబాబు, నితీశ్ గట్టిగా సూచించినట్లు ఎన్డీయే వర్గాలు తెలిపాయి. కాగా ప్రస్తుతం మోదీ కేబినెట్‌లో ఉన్న పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఈసారి హోంశాఖ కాకుండా వేరే శాఖను కేటాయించవచ్చన్న ప్రచారం జరుగుతోంది. టీడీపీ, జేడీయూ ఎంపీలకు కీలక మంత్రిపదవులు దక్కే అవకాశాలున్నాయని ఎన్డీయే వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. మోదీ కేబినెట్‌లో చేరాలని తమ పార్టీ నిర్ణయించినట్లు చంద్రబాబు వెల్లడించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ ముందంజ

రెండు రౌండ్లు పూర్తయ్యే సరికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 14,672 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఈ రౌండ్‌లో ఆయనకు 34,575 ఓట్లు వచ్చాయి. భారాస అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి 27,573 ఓట్లు , భాజపా అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి 12,841 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు రెండో రౌండ్‌లో 11,018 ఓట్లు వచ్చాయి. నల్గొండలోని దుప్పలపల్లి గిడ్డంగుల సంస్థ గోదాముల్లో బుధవారం ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అయింది. మొత్తం 605 పోలింగ్ కేంద్రాల్లో పోలైన 3.36 లక్షల బ్యాలెట్ పత్రాలను 25 చొప్పున తొలుత కట్టలు కట్టారు. ఒక్కో హాల్లో 24 టేబుళ్ల చొప్పున మొత్తం నాలుగు గదుల్లో 96 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికలో భారాస అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక జరిగింది.

## ఢిల్లీకి క్యూ కట్టిన ఎంపీలు, సీఎంలు..

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
కేంద్రంలో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఇప్పటికే తమ కూటమికి నాయకుడిగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు మోదీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే.త్వరలోనే ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. దీంతో ఇప్పుడు దేశ ప్రజల దృష్టంతా మంత్రివర్గ కూర్పుపైనే..! ఈసారి మోదీ కేబినెట్‌లో ఎవరికి చోటు లభించనుంది? మిత్ర పక్షాల్లో ఎవరికెన్ని మంత్రి పదవులు దక్కనున్నాయి అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే కేబినెట్ కూర్పు, కూటమి పక్షాలతో అనుసరించాల్సిన వ్యూహం, తదుపరి కార్యాచరణపై భాజపా కసరత్తు మొదలుపెట్టింది. గురువారం ఉదయం భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో పార్టీ అగ్రనేతలు, ఆరెస్సెస్ కీలక నేతలు భేటీ అయ్యారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటు, మిత్రపక్షాలకు మంత్రివర్గంలో వాటా వంటి అంశాలపై చర్చించారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పార్టీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, ఇతర సీనియర్ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఆరెస్సెస్ నుంచి సురేశ్ సోని, అరుణ్ కుమార్, దత్తాత్రేయ హ్పసబెళె పాల్గొన్నారు. ఈసారి ఎన్డీయే కూటమిలో తెదేపా (౧ఆఖ), జేడీయూ పార్టీలు కీలకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలకు కేబినెట్‌లో ప్రాధాన్యం లభించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇక, కర్ణాటకలో జేడీఎస్‌కు కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించనున్నట్లు సమాచారం. ఆ పార్టీ కీలక నేత కుమారస్వామికి వ్యవసాయ శాఖ కేటాయించనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇక, శుక్రవారం భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. ఇందుకోసం కొత్తగా ఎన్నికైన పార్టీ ఎంపీలంతా ఈ రాత్రికి దిల్లీ చేరుకోవాలని అధిష్ఠానం ఆదేశించింది. అటు భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా రావాలని కోరింది. ఈ సమావేశం అనంతరం కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశమివ్వాలని కోరుతూ ఎన్డీయే నేతలంతా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు అధికారికంగా విజ్ఞప్తి చేయనున్నట్లు సమాచారం.మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. అందుకు ఈ ఆదివారం ముహూర్తం కుదిరిందని సమాచారం. దీనికి పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్ అధినేతలు రానున్నారు. ఈరోజు అందరికీ అధికారిక ఆహ్వానాలు అందుతాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ను కేంద్రం ఆహ్వానించడం గమనార్హం. దౌత్యపరమైన ఒడుదొడుకులు కొనసాగుతోన్న తరుణంలో ఈ ఆహ్వానం ప్రాధాన్యం సంతరించుకుంది.ఫలితాల అనంతరం ఎన్డీయే కూటమి విజయంపై ముయిజ్జు అభినందనలు తెలియజేసిన సంగతి తెలిసిందే. “2024 భారత సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన ప్రధానమంత్రి మోదీ, భాజపా, ఎన్డీయే కూటమికి అభినందనలు. భారత్, మాల్దీవుల ప్రజల శ్రేయస్సు, ప్రయోజనాల కోసం కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం” అని సందేశం పంపారు. మరిప్పుడు ఆయన భారత్‌లో పర్యటిస్తారో లేదో తెలియాల్సిఉంది. కాగా, 2014లో మోదీ మొదటిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో సార్క్ దేశాల అధినేతలు హాజరైన సంగతి తెలిసిందే. 2019లో బిమ్స్‌టెక్ దేశాల నాయకులు ప్రమాణస్వీకారానికి వచ్చారు.ఇదిలాఉంటే.. ఈ ఏడాది ప్రారంభంలో లక్షద్వీప్ ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ తర్వాత రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఒడుదొడుకులు చోటుచేసుకున్నాయి. గతేడాది నవంబర్‌లో ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటినుంచి భారత్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే కొనసాగుతున్నాయి. చైనా అనుకూల విధానాలను అవలంబిస్తూ.. ఆ దేశం భారత్‌కు దూరమవుతోంది. ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైన గంటల వ్యవధిలోనే దేశం నుంచి భారత మిలటరీ దళాలు వెళ్లిపోవాల్సిందిగా గడువు విధించారు. ఇటీవలే ఈ ప్రక్రియ పూర్తయింది.

## కంగనా రనౌత్ చెంప ఛెడేల్

ఎక్కేందుకు చండీగఢ్ విమానాశ్రయంలో బోర్డింగ్ పాయింట్‌కు వెళ్తుండగా ఈ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సాగు చట్టాల్ని నిరసిస్తూ దిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేపట్టిన రైతుల్ని అగౌరవపరిచేలా నటి చేసిన వ్యాఖ్యలే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. కంగన ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని మండి సీటు నుంచి భాజపా అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ ఘటనపై కంగన స్పందించారు. తాను బాగానే ఉన్నట్లు పేర్కొంటూ ఓ వీడియోను విడుదల చేశారు. సెక్యూరిటీ చెకింగ్ వద్ద ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. సెక్యూరిటీ చెకింగ్ పూర్తయి పాస్ కోసం వేచి చూస్తుండగా.. సెక్యూరిటీ మహిళా ఆఫీసర్ తన వైపు వచ్చి కొట్టడంతో పాటు తనను దూషించారన్నారు. ఎందుకిలా చేశావని అడగ్గా.. తాను రైతులకు మద్దతుదారు అని ఆమె చెప్పినట్లు కంగన తెలిపారు. తాను క్షేమంగానే ఉన్నానని.. కాకపోతే పంజాబ్‌లో ఉగ్రవాదం, హింసను ఎలా ఎదుర్కోవాలనే అంశంపైనే ఆందోళనగా ఉందన్నారు.మరోవైపు, దిల్లీ చేరుకున్న అనంతరం కంగన సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్, ఇతర సీనియర్ అధికారుల్ని కలిసి ఈ ఘటన గురించి వివరించారు. దీంతో దీనిపై దర్యాప్తు చేసేందుకు బృందాన్ని ఏర్పాటు చేసిన అధికారులు.. కుల్విందర్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించేందుకు సీఐఎస్ఎఫ్ కమాండెంట్ కార్యాలయానికి తరలించారు.

## భవిష్యత్ అంతా బీజేపీదే


- తెలంగాణ ప్రజల గండెచప్పడుగా ఉంటాం
- భవిష్యత్‌లో తెలంగాణలో మరింత సత్తా చాటుతాం
- రిజర్వేషన్ల రద్దు పేరుతో దుష్ప్రచారం
- కాంగ్రెస్ తప్పడు ప్రచారంతోనే దెబ్బతిన్నాం
- పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి
- తెలంగాణలో బీజేపీ సత్తా చాటింది
- కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రలు ఫలించలేదు: లక్ష్మణ్

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని.. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో 47 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అత్యధిక ఓట్లు వచ్చాయి. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పోటీ చేయలేదు.. ఎంఐఎం పోటీ చేసింది. లోపాలు సరిదిద్దుకుని భవిష్యత్తులో రాష్ట్రంలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. 6 నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు. భాజపాకు తెలంగాణ ప్రజలు 35 శాతానికిపైగా ఓట్లు వేశారు. మాపై విశ్వాసం ఉంచి.. అధిక స్థానాల్లో గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క శాతం ఓటింగ్ మాత్రమే పెరిగింది. తెలంగాణలో చాలా చోట్ల భారాసకు డిపాజిట్లు రాలేదు. రాష్ట్ర ప్రజలు కాషాయ పార్టీకి అండగా నిలబడ్డారు. గతంలో రేవంత్‌రెడ్డి గెలిచిన మల్కాజిగిరిలో కూడా మేం గెలిచాం. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, సిద్దిపేట ఉన్న మెదక్‌లో విజయం సాధించాం. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారో భాజపా ప్రశ్నిస్తుంది. అమిత్‌షాపై తప్పుడు కేసు పెట్టారు. హస్తం పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తాం. ఏపీలో అద్భుతమైన మెజార్టీతో ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. అక్కడి ప్రజలకు కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా సమిష్టిగా పనిచేస్తామని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అయిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాదు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను ఇంకా నెరవేర్చడం లేదని గుర్తు చేశారు. ఫ్రీ ఆర్టీసీ బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ పోటీ చేసి బీజేపీని ఓడించాలని చూసిందని కిషన్ రెడ్డిఅన్నారు. కానీ వారు అనుకున్నది జరగలేదని వెల్లడించారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అత్యధికంగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లకు బలమైన ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది. ఙాష్ట్రంలో బీజేపీ తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయ్యి సమస్యల గురించి నిలదీస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఇటీవల ఏపీలో చంద్రబాబు నాయుడు, పురంధేశ్వరి, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఏపీ ప్రజలకు మంచి రోజులు రానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**తెలంగాణలో బీజేపీ సత్తా చాటింది**

ఉమ్మడి ఎపికన్నా తెలంగాణలో బిజెపి సత్తా చాటిందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఉమ్మడి ఏపీలోనూ బీజేపీకి ఏనాడు 8 ఎంపీ సీట్లు రాలేదన్నారు. ఎంరాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేసి 35శాతం ఓట్లు సాధించామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందన్నారు. మెదక్, కరీంనగర్ లోనూ బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పడిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని లక్ష్మణ్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ పై ప్రజా వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. భారాస ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని మంత్రులు చెబుతున్నారని.. ఆ పార్టీ త్వరలోనే ఖాళీ అవుతుందని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం భాజపా ఎంపీలు కట్టుబడి ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు మోదీ ప్రభుత్వాన్ని గెలిపించారని లక్ష్మణ్ అన్నారు.

## ఆంధ్రా సీఎం చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు



విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి 135, జనసేన 21, వైఎస్ఆర్ సిపి 11, బిజెపి 8 సీట్లలో గెలిచిన విషయం తెలిసిందే. 175 సీట్లకు ఎన్ డిఎ కూటమి 164 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.అపరిష్కృతంగా ఉన్న విభజన అంశాల పరిష్కారానికి సహకరించాలని కోరారు.

## స్టాక్‌మార్కెట్‌లో భారీస్కామ్

ఎలా తెలుసని ప్రశ్నించారు. ఇది స్టాక్ మార్కెట్లో అత్యంత పెద్ద స్కాం అన్నారు. స్టాక్ మార్కెట్ల విషయంపై మొదటిసారిగా ప్రధాని మోదీ మాట్లాడారన్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా తమ విధులను దుర్వినియోగం చేశారన్నారు. జూన్ 3 పెరిగిన స్టాక్ మార్కెట్లు.. జూన్ 4న పడిపోయాయన్నారు. ఎన్నికల అనంతరం మీడియా తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఇచ్చే విషయంలో మోదీ ప్రమేయం ఉందని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 20 కోట్ల మంది భారతీయులు స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్ట్ చేశారన్న ఆయన... మోసాలపై జెపిసి విచారణ జరగాలని అన్నారు. ఫారెన్ ఇన్వెస్టర్లకు .. ఎగ్జిట్‌పోల్స్‌కు ఏమైనా సంబంధం ఉందా.. ఎగ్జిట్ పోల్స్ చేసిన వారికి బీజేపీతో సంబంధం ఉందా.. స్టాక్ మార్కెట్ల పడిపోవడంతో ఇన్వెస్టర్లు 30 లక్షల కోట్లు నష్టపోయారన్నారు. బీజేపీ ఇంటర్నల్ సర్వేలో 220 సీట్లు వస్తాయని ముందే వారికి తెలుసన్నారు. ఎన్నికల తరువాత షేర్లు పెరుగుతాయని ప్రధానిమోదీ, హోం మంత్రి అమిత్ షా పదే పదే ఎందుకు చెప్పాల్సి వచ్చిందని రాహుల్ ప్రశ్నించారు.

## లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ ?

- ఆయన ఎంపికకే మొగ్గు చూపుతున్న కాంగ్రెస్ ఎంపీలు

కాంగ్రెస్‌కే. అంటే ప్రతిపక్ష హోదా ఈ పార్టీకి వచ్చేసింది. అందుకే ఈ పార్టీకి చెందిన రాహుల్ గాంధీనే ప్రతిపక్ష నేతగా ఉంటారన్న చర్చ మొదలైంది. ప్రతిపక్షనేత గట్టిగా ఉంటేనే లోక్‌సభలో వాణి వినిపించడానికి అవకాశం ఉంటుంది. ప్రతిపక్ష నేతలకు ప్రాధాన్యం ఉంటుంది. కేబినేట్ మోదా కూడా వస్తుంది. ఈ క్రమంలో నాయకుడిగా ఎదుగేందుకు అవకాశం కూడా ఉంటుంది. రాహుల్ గాంధీయే విపక్ష నేతగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులు కూడా కోరుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ సీనియర్ నేతలు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు. అయితే...కాంగ్రెస్ పార్లమెంటరీ మీటింగ్‌లో దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ రాహుల్ గాంధీయే ప్రతిపక్ష నేతగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ట్విటర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. నేను ప్రజలను ఓట్లు అడిగింది రాహుల్ గాంధీ పేరు చెప్పుకునే. లోక్‌సభలో ఆయనే ప్రతిపక్ష నేతగా ఉండాలి. ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలంతా ఈ ప్రతిపాదనకు మద్దతునిస్తారని అనుకుంటున్నాను. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఏం నిర్ణయిస్తుందో వేచి చూస్తాం అని ట్వీట్ చేశారు.

## దంచికొట్టిన వర్షం..

కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అలర్ట్? జారీ చేసింది, తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణాలో అత్యధికంగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. రుతుపవనాల రాకతో రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పగటి పూట కొంతసేపు గరిష్ట ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నప్ప టికీ.. ఆశాశం మేఘావృతం కావడంతో క్రమంగా ఉష్ణోగ్రతల తీవ్రత తగ్గుతూ వస్తోంది. సాయంత్రానికి పూర్తిగా చల్లని వాతావరణం ఏర్పడుతోంది. రెండు రోజులు రాష్ట్రంలో ఉష్ణో గ్రతలు సాధారణం, అంతకంటే తక్కువగా నమోదు కావొచ్చని ఆ శాఖ అంచనా వేసింది. నిజామాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రత: దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరం వద్ద పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నైరుతి బంగాళాఖాతం ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది దక్షిణ ఆంధ్రప్రదేశ్, దాని పరిసర ప్రాంతాలలో సముద్ర మట్టం నుంచి సగటున 3.1 కిలోమీటర్ల నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు వివరించింది. దీని ప్రభావంతో తెలంగాణలోని తూర్పు, ఉత్తర ప్రాంతాల్లోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదు కావొచ్చని పేర్కొంది. రాష్ట్రంలోని ప్రధాన నగరాలను పరిశీలిస్తే నిజామాబాద్‌లో 40.1 డిగ్రీ సెల్సీయస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 22.5 డిగ్రీ సెల్సీయస్‌గా నమోదైంది.

హైదరాబాద్‌లో భారీ వర్షం..

నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం వర్షం దంచి కొట్టింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, ఈఎస్ఐ, యూసఫ్‌గూడ, బోరబండ, పంజాగుట్ట, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, కోఠి, అబిడ్స్, ముషీరాబాద్, చిక్కడపల్లి, ఫిలింనగర్, కవాడిగూడ తదితర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షానికి రహదారులు జలమయమయ్యాయి.అప్రమత్తమైన జీహెచ్ఎంసీ సిబ్బంది వరదనీరు రోడ్లపై నిలవకుండా చర్యలు చేపట్టారు. భారీ వర్షానికి వాహనదారుల, పాదచారులు ఇబ్బంది పడ్డారు.రాష్ట్రంలో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురువారం కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలతో పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. శుక్రవారం, శనివారం కూడా ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణకేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో వివరించారు.

## గాజాలో పాఠశాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడి - 33 మంది మృతి!


తొమ్మిది మంది మహిళలు, 14 మంది చిన్నారులేనని స్థానిక అధికారులు తెలిపారు. అయితే.. హమాస్ ఉగ్రవాదులు ఆ స్కూల్‌ను తమ అడ్డాగా మార్చుకున్నారని ఇజ్రాయెల్ సైన్యం (ఎఆఈ) ఆరోపించింది.హమాస్ ఉగ్రమూకలు తిరిగి ఏకమవుతున్నాయన్న సమాచారం మేరకు సెంట్రల్ గాజాలో ఇజ్రాయెల్ మరోసారి భూతల, గగనతల దాడులు ప్రారంభించింది. ఈక్రమంలోనే నుసిరత్‌లో ‘యూఎన్ఆర్‌డబ్ల్యూఏ’ ఆధ్వర్యంలో నడిచే అల్-సర్దీ పాఠశాల భవనంపై క్షిపణులతో విరుచుకుపడింది. ప్రస్తుతం శరణార్థి శిబిరంగా ఉన్న ఇందులో పాలస్తీనీయులు ఆశ్రయం పొందుతున్నారు. ఈ దాడిలో రెండో, మూడో అంతస్తులు ధ్వంసం కాగా.. దాదాపు 33 మంది మృతి చెందినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. సమీపంలోని మరో ప్రాంతంపైనా జరిగిన దాడిలో ఆరుగురు మరణించారు. హమాస్ ఉగ్రవాదులు ఆ పాఠశాలలో ఆశ్రయం పొందుతూ.. తమ బలగాలపై దాడులకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని టెల్అవీవ్ ఆరోపించింది. అయితే.. ఈ వాదనలకు తగిన ఆధారాలు వెల్లడించలేదు. తాజా ఘటనలో పౌర ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు వైమానిక నిఘా, అదనపు సమాచార సేకరణ వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ఇదిలాఉండగా.. గతవారం రఫాలో ‘యూఎన్ఆర్‌డబ్ల్యూఏ’ కేంద్రం సమీపంలో జరిగిన దాడిలో 45 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. అమెరికా సహా ప్రపంచదేశాలు దీన్ని ఖండించాయి.

## కోటాలో ఆగని బలవన్మరణాలు

- ఒత్తిడి తట్టుకోలేక భవనంపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య

కోట (ప్రజా మంటలు):
ప్రవేశ పరీక్షలు,ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస బలవన్మరణాలు కొనసాగుతున్నాయి. చదువులో ఒత్తిడి కారణంగా ఇప్పటికే పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా మరో విద్యార్థిని తనువు చాలించింది. ఈ ఘటనతో కలిపి ఈ ఏడాది కోటాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఇది 11వ ఘటన. ఇక గతేడాది ఏకంగా 30 మంది వరకు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇక తాజా ఘటన వివరాల్లోకి వెళితే.. మధ్యప్రదేశ్‌లోని రేవాకు చెందిన బగీషా తివారీ (18) అనే యువతి తన తల్లి, సోదరుడితో కలిసి కోటాలోని జవహర్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటోంది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ కు సిద్ధమవుతున్న ఆమె కోటాలో కోచింగ్ తీసుకుంటోంది. అయితే, ఆమె మంగళవారం నీట్-యూజీ ప్రవేశ పరీక్ష ఫలితాలు వెలువడిన తర్వాత బుధవారం సాయంత్రం బలవన్మరణానికి పాల్పడింది. తాను నివాసం ఉంటున్న భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మహారావ్ భీమ్ సింగ్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విద్యార్థి మృతికిగల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## వైకాపా దాడిలో టిడిపి కార్యకర్తలకు గాయాలు



అన్నమయ్య, (ప్రజా మంటలు): ఏపీలో అధికారం కోల్పోవడంతో వైసీపీ నేతలు హద్దుమీరుతున్నారు. కక్షతో టీడీపీ నేతలపై కార్యకర్తలను ఉసిగొల్పి దాడులు చేయిస్తున్నారు. అర్ధరాత్రి అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం బోయపల్లెలో టీడీపీ వాహనాలపై దాడిచేశారు. ఈ దాడిలో పలువురు టీడీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ దాడి జరిగిన సమయంలో కారులో రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు నిశ్చల్ నాగిరెడ్డి ఉన్నారు. వైసీపీ నేతల దాడిలో టీడీపీ వాహనాలు ధ్వంసమయ్యాయి. మాధవరం గ్రామంలో టీడీపీ నేత ఇచ్చిన డిన్నర్‌కు వెళుతుండగా ఈ దాడి జరిగింది. విషయం తెలుసుకున్న రాంప్రసాద్, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై రాంప్రసాద్ బాధితులతో కలిసి వెళ్లి రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 24 గంటల్లో నిందితులను అరెస్టు చేయాలని ఆయన పోలీసులను కోరారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.




## జాబితాపూర్ లో బడిబాట, ప్రతిజ్ఞ

జగిత్యాల రూరల్ జూన్ 06 (ప్రజామంటలు):
ప్రొ. జయశంకర్ బడి బాట లో భాగంగా జాబితాపూర్ గ్రామ జడ్.పి.హెచ్.ఎస్., ఎం.పి.పి.ఎస్. పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట సన్నాహక సమావేశం నిర్వహించి బడి ఈడు పిల్లల్ని చేర్పించడానికి గ్రామంలో ఉన్న గ్రామ పంచాయితీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఎస్.హెచ్.జి. సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, గ్రామ కార్యదర్శి రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, దుబ్బయ్య, కల్పన, అంగన్వాడీ కార్యకర్తలు జమున, స్వరూప, కళావతి లు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థిని ఆదుకున్న పాడి ఉదయ్ నందన్ రెడ్డి
## రూ. 25 వేల ఆర్థిక సహాయం

జమ్మికుంట జూన్ 06 (ప్రజామంటలు):



పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామానికి చెందిన తడిగొప్పుల తిరుపతికి చిన్నతనంలోనే పోలియో వచ్చి ఎడమ చేయి పడిపోయింది ఆయన భార్య సుజాతకు ఇద్దరు కూతుళ్లు ఆశ్రిత, ఇందు ఉన్నారు వీరిది రేక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం ఆశ్రిత చదువు మొత్తం ప్రభుత్వ విద్యాలయాల్లోనే ఇంటర్మీడియట్ వరకు చదువుకుంది వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసి ఎలాగైనా డాక్టర్ కావాలని కష్టపడి చదివి 2022వ సంవత్సరంలో నీట్ లో మంచి ర్యాంక్ సాధించి మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది నా డాక్టర్ చదువు ఎలాగైనా కొనసాగించాలని ఉద్దేశంతో పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని కలిసి నా తండ్రి పరిస్థితిని మరియు నా కుటుంబ యొక్క ఆర్థిక పరిస్థితిని వివరించిన వెంటనే పాడి ఉదయ్ నందన్ రెడ్డి వెంటనే స్పందించి 'నీ డాక్టర్ చదువు పూర్తయ్యే వరకు 5 సంవత్సరాలు వరకు నీకు అండగా ఉంటానని చెప్పి' ఎం.బి.బి.ఎస్. రెండవ సంవత్సరంలో భాగంగా ఈరోజు వీణవంక గ్రామంలో తన అనుచరులచే రూ. 25,000 లను అందజేశారు. ఆశ్రిత మాట్లాడుతూ.... పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని నేను కూడా ఉన్నత శిఖరాలను చేరుకొని సమాజ సేవలో నిమగ్నం అవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి నారాయణ, మంతెన శ్రీధర్, సమిడ్ల ప్రకాష్, దసారపు లోకేష్, తాళ్లపెల్లి కుమారస్వామి, నాని, తోట్ల రాకేష్, బూర్గుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గులాబీ రంగు పురుగు నివారణకు
## లింగాకర్షక బుట్టలపై అవగాహన

భీమదేవరపల్లి జూన్ 06 (ప్రజామంటలు):



మండల కేంద్రం భీమదేవరపల్లిలో డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి.యు మేనేజర్ సింధు మాట్లాడుతూ, పత్తి పంటలో గులాబీ రంగు పురుగు వలన రైతులు చాలా వరకు నష్టపోతున్నారని, దిగుబడులు చాలా తగ్గిపోతున్నాయని అన్నారు. రైతులు పత్తి పూత దశలో గులాబిరంగు పురుగు ఉధృతి తెలుసుకోవడానికి లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలని సూచించారు. రైతులు పూత దశలో ఒక ఎకరంలో 8 నుంచి 10 లింగాకర్షణ బుట్టలను పెట్టుకున్నట్లయితే వరుసగా మూడు రోజుల్లో లింగాకర్షక బుట్టలో 6 నుంచి 8 మగ రెక్కల పురుగులు పడితే చేనులో గులాబీ రంగు పురుగు ఉధృతి ఎక్కువ స్థాయిలో ఉన్నట్లని తెలిపారు. ఉధృతి ఎక్కువైనప్పుడే పురుగు మందులు స్ప్రే చేసుకోవాలన్నారు. గులాబీ రంగు పురుగు వల్ల కలిగే నష్టాలు, లింగాకర్షణ బుట్టలు వాడడం వల్ల కలిగే లాభాలు వివరించారు. ఈ సమావేశానికి విచ్చేసిన 60 మంది రైతులకు లింగాకర్షక బుట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది రమేష్, సాయి కిరణ్, తిరుపతి, శ్రీనివాస్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి బడిబాట

జగిత్యాల రూరల్ జూన్ 06 (ప్రజామంటలు):



అంగన్వాడి బడిబాట కార్యక్రమం జాబితాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 3–5 సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలని వారికి ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ర్యాలీ మరియు ప్రతిజ్ఞ కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జానకి, వివో అధ్యక్షురాలు లలిత అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి ఎం.పీ. గా ఈటల విజయం
## సన్మానించిన ముదిరాజ్ నేతలు

సికింద్రాబాద్ జూన్ 06 (ప్రజామంటలు):



మల్కాజిగిరి బీజేపీ ఎంపీగా 3 లక్షల 90 వేల భారీ మెజార్టీతో అఖండ విజయం సాధించిన సందర్భంగా గురువారం రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు ఎంపీ ఈటల ను ఘనంగా సన్మానించారు. రాబోవు రోజుల్లో ప్రజాభిమానంతో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఎంపీ ఈటల రాజేందర్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కొత్తగా ఏర్పడ బోవు కేంద్రప్రభుత్వంలో ఈటలకు స్థానం కల్పించాలని వారు బీజేపీ అగ్రనాయకులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ గోవింద్ రాములు ముదిరాజ్, ఉపాధ్యక్షులు మోర సుదర్శన్ ముదిరాజ్, అఖిల బారత కోలి ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది ఈ. శ్రీనివాస రాజ్, కొరవి నాగరాజ్, నీరజ ముదిరాజ్, పృథ్వీరాజ్, ప్రేమ్ విమల్, వీణా పాల్గొన్నారు.

## గాంధీలో గుర్తు తెలియని మహిళ డెడ్ బాడీ



సికింద్రాబాద్ జూన్ 06 (ప్రజామంటలు):
గాంధీ ఆసుపత్రి ఆవరణలో ఓ గుర్తు తెలియని మహిళా డెడ్ బాడీ వెలుగు చూసింది. చిలకలగూడ ఎస్.ఐ పి.కిషోర్ కథనం ప్రకారం...గాంధీ ఆసుపత్రి ఎమర్జెన్సీ బ్లాక్ ఎదురుగా ఉన్న వేయిటింగ్ హాల్ లో కింద పడి ఉన్న ఓ గుర్తు తెలియని మహిళా డెడ్ బాడీ (50) ని చూసిన సెక్యూరిటీ సిబ్బంది చిలకలగూడ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు చేరుకొని చూడగా, డెడ్ బాడీ వద్ద ఎలాంటి వివరాలు లభించలేదు. సదరు మహిళ యాచకురాలిగా భావిస్తున్నారు. డెడ్ బాడీని మార్చురీకి తరలించి, భద్రపరిచిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి సంబందించిన వివరాలు తెలిసిన వారు ఠాణాలో తెలపాలని ఎస్.ఐ. సూచించారు.

## వర్ష కొండ లో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట

ఇబ్రహీంపట్నం జూన్ 6 (ప్రజామంటలు):




ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట జూన్ 6–19 తేదీ వరకు నిర్వహించబడును, బడి ఈడు పిల్లల్ని బడులలో చేర్పించాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొనుకంటి వెంకట్, కార్యదర్శి రాకేష్ ,మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు తుక్కారం, మీరా గంగాధర్, ప్రధానోపాధ్యాయులు రాజేందర్, శ్రీదేవి, విజయ, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ త్రిసభ్య కమిటీ సభ్యులు చిన్నారెడ్డి, కోదండరాం లతో
## టీజీవో, టీఎన్ జీవో అధ్యక్షులు, ప్రతినిధుల భేటీ




హైదారాబాద్ జూన్ 6 (ప్రజామంటలు):
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులు, అధికారుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యులలో ఇద్దరు డాక్టర్ జీ చిన్నారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంలతో రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం (టీ.జీ.వో.), రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (టీ.ఎన్.జీ.వో) అధ్యక్షులు, నాయకులు, ప్రతినిధులు సమావేశమయ్యారు. గురువారం నాంపల్లిలోని టీ.జె.ఎస్. కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పలు అంశాలపై వారు చర్చించారు. గెజిటెడ్ అధికారులు, టీఎన్ జీవో లు ఎదుర్కొంటున్న సమస్యలను టీ.జీ.వో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్ జీవో రాష్ట్ర అధ్యక్షులు జగదీశ్వర్ త్రిసభ్య కమిటీ సభ్యులైన చిన్నారెడ్డి, కోదండరాంలకు వివరించారు. టీజీవో, టీఎన్ జీవో ప్రతినిధులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి, ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చిన్నారెడ్డి, కోదండరాం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని, వారి సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తారని చిన్నారెడ్డి, కోదండరాం వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘాలతో త్వరలోనే సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చిన్నారెడ్డి, కోదండరాం వెల్లడించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులతో త్వరలోనే సమావేశం నిర్వహించాలని టీజీఓ, టీఎన్ జీవో నాయకులు కోరగా, అందుకు చిన్నారెడ్డి, కోదండరాం సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టీఎన్ జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకట్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలు గడచిన
## మమత హాస్పిటల్ పై చర్యలేవి?

### ప్రైవేట్ ఆస్పత్రి పై బాధితుడి ఫిర్యాదును పట్టించుకోని వైనం
### చర్యలకు మీనమేషాలు లెక్కిస్తున్న డీఎంహెచ్ వో !
### ప్రైవేట్ ఆస్పత్రులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వత్తాసు?

జమ్మికుంట జూన్ 06 (ప్రజామంటలు):
జమ్మికుంట పట్టణానికి చెందిన మమత ఆసుపత్రి నిర్లక్ష్యంపై బాధితుడు ఫిర్యాదు చేసి సుమారు 2 నెలలు గడుస్తున్నా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పట్టించుకోవడం లేదు. ఆధారాలతో సహా హాస్పిటల్ లో జరిగిన తప్పిదంపై బాధితుడు ఏప్రిల్ 25న కంప్లయింట్ చేశారు. థైరాయిడ్ టెస్ట్ కోసం రక్త నమూనాలను ఇచ్చినప్పటికీ నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించి.. శాంపిల్ మిస్ చేసి మళ్లీ బ్లడ్ ఇవ్వండి అంటూ మమత ఆసుపత్రి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఈ ఘటన పై పట్టణానికి చెందిన బాధితురాలు భర్త రచ్చ రవి కృష్ణ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. చర్యలకు హామీ ఇచ్చినట్లే ఇచ్చి ఉదాసిన వైఖరితో డిఎంహెచ్వో వ్యవహరిస్తున్నట్టు బాధితుడు తెలిపారు. ఆస్పత్రిలో జరిగిన తప్పిదం వల్ల బాధితురాలు మరింత అనారోగ్యం పాలయింది. ఈ విషయమై జిల్లా కేంద్రానికి నాలుగు సార్లు నేరుగా వెళ్ళగా, చర్యలు తీసుకుంటామని దాటవేస్తూ వచ్చారు. పలుమార్లు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఫోన్ లో సంప్రదించగా అందుబాటులోకి రావడం లేదు. దీంతో సదరు అధికారి ప్రైవేట్ ఆస్పత్రులతో కుమ్మకయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. న్యాయం కోసం బాధ్యుడు పలుమార్లు జిల్లా కేంద్రానికి వెళ్లి వచ్చిన ఉన్నతాధికారులు పట్టించుకోక వడంపై బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు అధికారిపై సైతం రాష్ట్ర రాజధానిలో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్టు స్పష్టం చేశారు.



## ఆంధ్రా స్పెషల్ స్టేటస్ ఏంచేస్తారు?

### - జైరాం రమేష్




దిల్లీ (ప్రజా మంటలు):
ఆంధ్ర ప్రదేశ్, బిహార్‌లకు ప్రత్యేక హోదా ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని ప్రధానమంత్రి నెరవేరుస్తారా? అని కాంగ్రెస్ ప్రశ్నించింది. మరోవైపు మోదీ 3.నీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నామని పదే పదే ప్రచారం జరుగుతోందని, కానీ, ఈసారి అది మోదీ 1/3 ప్రభుత్వమేనని విమర్శించింది.ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్.. ఆంధ్రప్రదేశ్, బిహార్‌లకు సంబంధించి నాలుగు ప్రశ్నలు సంధిస్తూ 'ఎక్స్'లో ఓ వీడియో పోస్టు చేశారు."ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తామని ఏప్రిల్ 30, 2014న తిరుపతి వేదికగా హామీ ఇచ్చారు. తద్వారా భారీస్థాయిలో పెట్టుబడులు వస్తాయని చెప్పారు. ఇప్పటికి పదేళ్లయ్యింది.. కానీ, అది జరగలేదు. ఇప్పుడు ఆ హామీ నెరవేరుతుందా? ఏపీకి ప్రధానమంత్రి ప్రత్యేక హోదా కల్పిస్తారా?" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రశ్నించారు. అంతేకాకుండా వైజాగ్ స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించిన ఆయన.. దీన్ని అన్ని పార్టీలు వ్యతిరేకించాయన్నారు. ఇప్పుడైనా ఆ ప్రైవేటీకరణను అడ్డుకుంటారా? అని నిలదీశారు.ఎన్డీయే కూటమిలో ఉన్న నీతీశ్‌కుమార్ ఎంతోకాలంగా డిమాండు చేస్తున్నట్లుగా.. బిహార్‌కు ప్రత్యేక హోదా కల్పిస్తారా? ఈ డిమాండు కొన్నేళ్లుగా ఉన్నప్పటికీ ప్రధాని మాత్రం మౌనం వీడటం లేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ, జేడీయూలతో కొనసాగిన మహాగఠ్‌బంధన్ హయాంలో రాష్ట్రంలో కులగణన చేపట్టామన్నారు. దీనిని దేశవ్యాప్తంగా నిర్వహించాలని, నీతీశ్ కూడా ఇందుకు మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇలా దేశం మొత్తం కులగణన చేపడతామని ప్రధాని హామీ ఇస్తారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత అడిగారు.ఇదిలాఉంటే, ఎన్డీఏ కూటమిలో ఉన్న తెదేపా 16, జేడీయూ 12 లోక్‌సభ సీట్లను గెలుచుకున్న సంగతి తెలిసిందే. భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు అవసరమైన మెజార్టీని సొంతంగా సాధించలేకపోయింది. దీంతో మిత్ర పక్షాలైన తెదేపా, జేడీయూలు కీలకంగా మారిన నేపథ్యంలో కాంగ్రెస్ కూడా ఆ రెండు రాష్ట్రాల డిమాండ్లను ప్రస్తావించింది.

## మా విషయంలో జోక్యం చేసుకుంటే ఊరుకునేది లేదు

### - మా ఉనికికి నష్టం కలిగిస్తే ఎంతటి చర్యలకైనా వెనుకాడం
### - పాశ్చాత్య దేశాలకు పుతిన్ హెచ్చరిక

మాస్కో (ప్రజా మంటలు):



ఉక్రెయిన్‌తో తాము చేస్తున్న యుద్ధంలో పాశ్చాత్య దేశాల జోక్యంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇది అలాగే కొనసాగితే తమ మిత్రదేశాలను ఉసిగొల్పుతామని పరోక్షంగా హెచ్చరించారు. జర్మనీ తమ ఆయుధాలను ఉక్రెయిన్‌తో ప్రయోగింపజేస్తోందని ఆరోపించారు. దీన్ని చాలా 'ప్రమాదకరమైన చర్య'గా అభివర్ణించారు. ఐదోసారి దేశ పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత బుధవారం పుతిన్ తొలిసారి అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జర్మనీ తమ ఆయుధాల ప్రయోగాన్ని నిలువరించకపోతే.. తామూ ఇతర దేశాలకు దీర్ఘశ్రేణి లక్ష్యాలను ఛేదించగల అస్త్రాలను సరఫరా చేస్తామని పుతిన్ అన్నారు. తద్వారా పాశ్చాత్య దేశాల్లోని లక్ష్యాలపై దాడి చేసేందుకు ప్రోత్సహిస్తామని హెచ్చరించారు. జర్మనీ కవ్వింపు చర్యల వల్ల మొత్తం అంతర్జాతీయ భద్రతకే ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇది తమ దేశంపై ప్రత్యక్ష దాడిగానే భావిస్తామని తెలిపారు. దీన్ని తిప్పికొట్టే హక్కు తమకు ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిచినా ఇరు దేశాల మధ్య సంబంధాల్లో పెద్ద మార్పేమీ ఉండదని పుతిన్ స్పష్టం చేశారు. అగ్రరాజ్య ప్రజలు ఎవరిని ఎన్నుకున్నా.. వాళ్లతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ట్రంప్ దోషిగా తేలడంపై స్పందిస్తూ.. "అంతర్గత రాజకీయ పోరులో భాగంగా న్యాయ వ్యవస్థను ఉపయోగించుకున్న ఫలితమే"నని వ్యాఖ్యానించారు. అణ్వస్త్ర ప్రయోగాలపైనా పుతిన్ స్పందించారు. తాము ఎప్పుడూ ముందస్తుగా అణుబాంబులను ఉపయోగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కానీ, ఇతర దేశాలు తమ భద్రతకు ముప్పు తలపెడితే మాత్రం ఎలాంటి చర్యలకు వెనుకాడబోమని తేల్చి చెప్పారు. ఉక్రెయిన్‌తో యుద్ధం వల్ల తాము ఏం కోల్పోయామో చెప్పలేమని అన్నారు. అయితే, తమ కంటే ఉక్రెయిన్ సైనికులు ఐదింతలు అధికంగా మరణించారని పేర్కొన్నారు. ఉక్రెయిన్ వద్ద 1,300 మంది రష్యా సైనికులు బందీలుగా ఉన్నారని వెల్లడించారు. తమ వద్ద వాళ్ల సైనికులు 6,400 మంది ఉన్నట్లు తెలిపారు.

## ఢిల్లీలో తీవ్రమైన మంచినీటి సమస్య

### - యమునా మిగులు నీటి విడుదల చేయండి
### - హర్యానా,హిమాచల్ ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
దేశ రాజధాని ఢిల్లీని తీవ్రమైన నీటి సంక్షోభం వెంటాడుతోంది. అక్కడి ప్రజలు నీటి చుక్క కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ నీటి సంక్షోభాన్ని తీర్చడానికి యమునా మిగులు నీటిని విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం గురువారం ఆదేశించింది. ఢిల్లీకి అదనపు నీటిని అందించాలని హర్యానా, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీకి హిమాచల్ ప్రదేశ్ ఇస్తున్న నీటి వివరాలను కోర్టుకు ఇవ్వాలని ఎగువ యమునా నదిబోర్డును ఆదేశించింది. మరోవైపు నీరు వృధా కాకుండా చేరసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరింది. ఢిల్లీలో నీటి సమస్య మరింత తీవ్రమైంది. తాగు నీటి కోసం మూడు, నాలుగు నెలలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంజయ్ క్యాంప్ సహా చాలా కాలనీలు, బస్తీల్లో నీటి కరువు నెలకొంది. తాగునీటి కోసం వాటర్ ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తోంది. ట్యాంకర్లు రాగానే దాని వెంట ఉరుకులు, పరుగులు పెడుతున్నారు ప్రజలు. ఎండాకాలం ప్రారంభం నుంచి ఇదే పరిస్థితి ఉంది. భూగర్భ జలాలు అడుగంటడం కూడా నీటి కరువుకు ప్రధాన కారణమైంది. ట్యాంకర్లు వచ్చినా...అవి సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. తాగు నీటి కోసం తాము, తమ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని కోరుతున్నారు. తక్షణమే తమకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జూన్ 7వ తేదీన 137 క్యూసెక్కుల యమునా మిగులు నీటిని హర్యానాలోని హథినికుండ్ బ్యారేజికి విడుదల చేయాలని సుప్రీం ఆదేశించింది. హథినీకుండ్ బ్యారేజికి విడుదలైన నీటిని నేరుగా ఢిల్లీలోని వజీరాబాద్‌కు విడుదల చేయాలని జస్టిస్ పికె మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం హర్యానా ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంలో ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలు సోమవారం లోగా సమ్మతి అఫడవిట్‌లను దాఖలు చేయాలని సుప్రీం కోరింది. కాగా, నీటి కొరతను తీర్చేందుకు గాను యమునా నది మిగులు జలాలను విడుదల చేసే విధంగా హర్యానా, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలను ఆదేశించాలని ఇటీవల ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ పి.కె మిశ్రా బెంచ్ విచారించింది. ఈమేరకు హర్యానా, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలను సుప్రీం ఆదేశించింది.



సంపాదకీయం

# అవినీతిపరులను బోను ఎక్కించాల్సిందే !

కేంద్రంలో ఎన్‌డిఎ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతోంది. ఎపిలో కూడా చంద్రబాబు నాయుడు మరోమారు అధికార పగ్గాలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో ఎన్‌డిఎ ప్రభుత్వం గతం కన్నా మిన్నగా పనితీరు ప్రదర్శించాల్సి ఉంది. ప్రజల సమస్యలపై తఓణం స్పందించాలి. దేశాభివృద్ధికి రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలి. రాష్ట్రాలను అభివృద్ధి చేసే క్రమంలో పార్టీలకు అతీతంగా నడుచుకోవాలి. అలాగే అధికారం అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడి, రాష్ట్రాలను దివాళా తీయించిన నిరంకుశ నేతలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి చర్యలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అవినీతి అక్రమాస్తుల కేసులు మళ్లీ ముందుకు రానున్నాయి. జగన్ ఇప్పటికే బెయిల్‌పై ఉంటూ రాజ్య మేలారు. అలాగే అనేక అవినీతి కేసుల్లో పీకల్లోతు వరకు మునిగారు. వీటిని తవ్వి తీయడానికి అధికారంలోకి వచ్చే తెలుగుదేశం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. ఇక్కడ తెలంగాణలో కూడా కెసిఆర్ ఫోన్‌ట్యాపింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. మరోవైపు ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు గెలవకపోవడంతో బిఆర్‌ఎస్ ప్రభ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఉంటారో..జారుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఓటమి పాలయిన మాజీ ముఖ్యమంత్రులకు కేసులను ఎదుర్కోక తప్పని పరిస్థితి రాబోతున్నది. మొన్నటి వరకు ఎన్నికల కోడ్ కారణంగా కొంత స్తబ్దత ఏర్పడింది. జగన్ కూడా అధికారంలో ఉండగా విచ్చలవిడిగా అధికార దుర్విన యోగానికి పాల్పడ్డారు. చంద్రబాబును, ఆయన అనుచరు లను వేటాడి వెంటాడారు. ఇవన్నీ చూస్తూ ఊరుకునే కేసులు కావు. ప్రధానంగా ఇసుక, మట్టి మాఫియాలు దోచుకున్నాయి. అలాగే మద్యపాన నిషేధం చేయకపోగా లోకల్ బ్రాండ్లతో వేలకోట్లు దొచారు. వీటన్నటిపైనా టిడిపి శ్రేణులు గత ఐదేళ్లుగా పోరాడుతున్నారు. అనేక కేసులు ఎదుర్కొన్నారు. ఇలాంటి వాటిని చూస్తూ ఊరుకుంటా రనడానికి లేదు. అనేక రంగాల్లో అవతవకలు జరిగాయి. భూ ఆక్రమణలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్నింటికి మించి వివేకానందరెడ్డి మర్డర్ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు సక్రమంగా సాగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కేంద్రంలో ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఏర్పడ్డా ఎన్‌డిఎ భాగస్వాములకు ప్రాధాన్యం పెరిగింది. చంద్రబాబుకు కూడా ప్రాధాన్యం మరింతగా పెరిగినట్లే . ఈక్రమంలో అనేక అవినీతి కేసుల్లో చరంద్రబాబు చూస్తూ ఊరుకుంటారనడానికి లేదు. కేంద్రంపై ఒత్తడి తెచ్చికేసుల దర్యాప్తులో వేగం పెంచే అవకాశం ఉంది. అలాగే ఎన్‌డిఎ ప్రభుత్వంలో చేరితే తెలుగుదేశం పార్టీ కీలకమైన మంత్రి పదవులను పట్టుబట్టి తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో కేంద్రంలో కీలకంగా ఉంటారు. ఇకపోతే తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి ఉంది. బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌ను ఇరికించే ప్రయత్నం చేశారన్న విషయంలో బిజెపి ఊరుంటుందనడానికి లేదు. ఇప్పుడు బిఆర్‌ఎస్‌తో అంటకాగాల్సిన అవసరం కూడా బిజెపికి లేదు. వందల మంది ఫోన్లను ట్యాప్ చేయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చివరకు రాజకీయంగా అతఃపాతాళానికి తొక్కివేయబడ్డారు. రాజకీయంగా ఇప్పటికప్పుడు చక్రం తిప్పేది లేదు. మరో ఐదేళ్ల వరకు రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియదు. అప్పటి వరకు బిఆర్‌ఎస్ నిలదొక్కుకునేది కూడా కష్టమే. ఉన్న ఎమ్మెల్యేలు కూడా అంటిపెట్టుకుని ఉంటారని కూడా లేదు. ఈ క్రమంలో కేసుల్లో ఇరుక్కోకుండా ఉండేందుకు సాయం చేసేవారు కూడా లేదు. సొంత మనుషలను పరాయివాళ్లలా అనుమానించి దూరం చేసుకున్నారు. ఉద్యమం నాడు వెన్నంటి నడిచిన వారెవరూ ఆయన వెంటలేరు. ఇప్పుడు ఆయనే ఒంటరి అయ్యారు. పార్లమెంట్ ఎన్నికలతో పార్టీ మొత్తంగా దెబ్బతింది. ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు గెలవకపోవడం, డిపాజిట్లు కూడా దక్కకపోవడంతో ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా పోయింది. అధికారమంటే బాధ్యత అనే విషయం విస్మరించి, తమకు ప్రత్యర్థులే ఉండకూడదన్న ధోరణితో వ్యవహరించడం వల్లనే కేసీఆర్‌కు ప్రస్తుత దుస్థితి దాపురించింది. కేసీఆర్ తరహాలో అధికారంతో విర్రవీగిన వారికి ఈ తరహా పతనమే తప్పదని జగన్ కూడా రుజువు చేశారు. కేంద్రంలో మోడీ కూడా ఇదే తరహాలో అధికార ఆది పత్యం చెలాచించినా..గుడ్డిలో మెల్లలా కూటమితో బయట పడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహ రించరాదని మోడీ, జగన్, కెసిఆర్ ల ఉదాహరణలు చెప్పుకోవాలి. బలమైన నాయకులను పక్కన పెట్టు కోగూడదని కోరుకుంటారు. ప్రాంతీయ పార్టీలలో ఈ ధోరణి అధికంగా ఉంటుంది. కేసీఆర్,జగన్ కూడా ఇదే మార్గంలో పయనించి ఇప్పుడు అధికారం కోల్పోయారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమై పార్టీని నమ్ముకొని ఉన్నవాళ్లను కాదని ప్రజాబలం లేని వాళ్లను, తనకు వంత పాడే వాళ్లను కేసీఆర్ తన చుట్టూ నింపుకొన్నారు. ఫలితంగా బలమైన నాయకులు దూరమయ్యారు. ప్రజాబలం లేకపోయినా కేసీఆర్ మనసెరిగి వ్యవహరించడం ద్వారా లాభపడుతూ వచ్చిన వాళ్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఆయనను విడిచి వెళ్లిపోయారు. ఎన్‌డిఎ పక్షాలకు ఇంకా కొంచె ఎక్కువ సీట్లు వచ్చి, బిజెపికి తక్కువ సీట్లు వచ్చివుంటే మోడీ పరిస్థితి కూడా రివర్స్ అయ్యేది. కానీ అదృష్టంకొద్దీ మోడీ బయట పడ్డారు. మోడీ కూడా తన విధానాలను సమీక్షించు కోవాలి. ప్రజలు మెచ్చే పాలన అందించే ప్రయత్నం చేయాలి. ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పనిచేయాలి. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమిక పోషించాలి. రాష్ట్రాల్లో విచ్చలవిడిగా వ్యవహ రించి, అప్పుల కుప్ప చేసిన రాష్ట్రాలను గాడిలో పెట్టాలి. రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్రాలు కలసి పని చేయాలి. ప్రజలకు అవసరమైన పనుల విషయాలో రాజ కీయాలను పక్కన పెట్టాలి. ఉమ్మడి ఎజెండాకు అను గుణంగా, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలి. అలాగే అవినీతికి పాల్పడ్డ నేతలను బజారులో నిలబెట్టాల్సిందే. అవినీతి, అధికార దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించరాదు. కెసిఆర్ లేదా, జగన్‌లు ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని లేచి నిలబడే ప్రయత్నం చేస్తే భవిష్యత్తు ఉండవచ్చు. కానీ వారి వ్యవహార శైలి మార్చు కోకపోతే ప్రయోజనం ఉండదు. ప్రాంతీయ వాదంతో కేసీఆర్ ఇంత కాలం రాజకీయాల్లో రాణించారు. కానీ సెంటిమెంట్‌తో ఇక రాజకీయాలు చేయడం సాధ్యం కాదు. అధికారంలో ఉన్నప్పుడు మీడియాను భయపెట్టి లొంగదీసుకున్నారు. మీడియాను కూడా దూరం చేసుకోవడంతో వారు కూడా కెసిఆర్‌కు దూరం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పీఎస్సార్ ఆంజనేయులు, రఘురామి రెడ్డి, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి వంటి వాళ్లు అన్ని రకాల పరిధులను అతిక్రమించి వ్యవహరించినట్టు వార్తలు వస్తున్నాయి. హద్దులు దాటి ప్రవర్తించే అధికారులు ఎప్పటికైనా మూల్యం చెల్లించుకోవలసిందే!

## తెలంగాణపై బిజెపి ప్రత్యేక ఫోకస్

### కెసిఆర్ అవినీతి, అక్రమాలపైనా దృష్టి

### అధికారం లక్ష్యంగా బిజెపి ప్లాన్



హైదరాబాద్, జూన్6 (ప్రజామంటలు): బిజెపి తెలంగాణ రాజకీయాలపై గట్టిగానే ఫోకస్ పెట్టనుంది. బిఆర్ఎస్ కనుమరుగు కావడంతో ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసేందుకు కసర్తుత చేసే అవకాశం ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కొంత బలం చాటిని బిజెపి ఇప్పుడు ఎంపి ఎన్నికలతో మరింత బలోపేతంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇక్కడ గెలిచిన 8మంది ఎంపిల్లో మరోమారు ఒకరిద్దరికి మంత్రి పదవులు దక్కే ఛాన్స్ ఉంది. కిషన్‌రెడ్డి గత మంత్రివర్గంలో ఉన్నారు. ఇప్పుడు ఆయనకు ఇస్తారా లేక మరెవరికైనా ఇస్తారా అన్నది చూడాలి. మరోవైపు కెసిఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలన్న పట్టుదల కాంగ్రెస్ , బిజెపి నేతల్లో కనిపిస్తోంది. ప్రభుత్వ ఏజెన్సీలు కూడా కేసీఆర్‌పై నిఘా పెట్టాయని బిజెపి పరోక్షంగా హెచ్చరికలు చేస్తోంది. ఎన్నికలకు ముందు కేసీఆర్ చుట్టూ కేంద్ర పెద్దలు ఉచ్చు బిగిస్తున్నట్లు ప్రచారం చేశారు. ఇంతకాలం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థలు ఏ క్షణంలోనైనా రంగంలోకి దిగవచ్చని లీకులు ఇచ్చారు. నీటిపారుదల శాఖకు చెందిన అనుచిత చెల్లింపులకు సంబంధించి నిర్దుష్టమైన ఆధారాలు కేంద్ర ప్రభుత్వ వద్ద ఉన్నాయిన బిజెపి నేతలు బాహాటంగగానే చెబుతున్నారు. జైలుకు పంపుతామని పదేపదే చెబుతూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ విషయం ఎలా ఉన్నప్పటికీ తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ పట్టుదల ఇప్పుడు మరింతగా పెరిగింది. తమ బలం పెరిగిందన్న ధీమాలో ఉన్నారు. కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయం అని చెబుతున్నారు. ఇకపోతే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యమని రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. సాధారణ కార్యకర్త సైతం అత్యున్నత పదవిని అందుకోవడం బీజేపీలోనే జరుగుతుందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించిందని అంటున్నారు. బీజేపీకి కులం, మత భేదాల్లేవని.. పేదరికమే ప్రాథమికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని వెల్లడించారు. ప్రజాధనాన్ని తన కోసం కేసీఆర్ దుబారా చేయడాన్ని ప్రజలు సహించలేదని, అందుకే ఎన్నికల్లో ఓడించారని అన్నారు.

## పత్తి సాగుకే రైతులు ఆసక్తి

### తొలకరి కోసం ఎదురు చూపులు

### సోయాతో నష్టాలు వస్తాయన్న భావన

ఆదిలాబాద్,జూన్6 (ప్రజామంటలు): ఈ ఏడాది పత్తి పంట సాగు వైపే రైతులు మళ్లీ పరుగులు తీస్తున్నారు. గత అనుభవంతోనే ఈసారి పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు అధికంగా ఆసక్తి చూపుతున్నారు. అందుకే పత్తి విత్తనాలకు డిమాండ్ పెరుగుతోంది. గత కొన్నేళ్లుగా సంప్రదాయ పంటల సాగుతో రైతులకు భారీ నష్టాలు వస్తున్నాయని భావించిన ప్రభుత్వం గత ఏడాది నుంచి పత్తి పంట సాగును ప్రోత్సహిస్తూ వస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ పంటలైన సోయా, కంది పంటల సాగు తగ్గుతూ వస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో సోయా, కంది పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతూ లబోదిబో మంటున్నారు. ఇలాంటి పరిస్థితు ల్లో ఈ ఏడాది పత్తి పంటనే సా గు చేసేందుకు జిల్లా రైతులు అ ధికంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు భావిస్తున్నట్లుగా మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం తగ్గి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం కనిపిస్తుంది.అంచనాలకు మించిన ధరలుఅంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఎచ్చుతగ్గుల కారణంగా పత్తి పంటకు ధరలు ఉండవని ప్రచారం జరిగినప్పటికీ గతేడు పత్తి పంటల ధరలు అంచనాలకు మించి ధర పలికింది. పంట చేతికి వచ్చినప్పటి నుంచి కొనుగోలు ముగిసే వరకు మద్దతు ధరను మించిన ధరలేదక్కాయి. తెల్ల బంగారం సిరులు కురిపించడంతో ఈ సారి కూడా రైతులు పత్తి పంటపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. దీంతో ఈ ఖరీఫ్‌లో జిల్లాలో 20వేల ఎకరాలకు పై గా పత్తి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని అధికారులే చెబుతున్నారు. ఇప్పటికే రైతులు విత్తనాలను కొనుగోలు చేసి తొలకరి వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. వర్షాధార పంటగా సాగయ్యే పత్తికి జిల్లా వాతావరణం అనుకూలంగా ఉండడంతో పాటు నల్లరేగడి భూముల్లో అధిక దిగుబడులు రావడమే అసలు కారణమని రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం మిశ్రమ పంటలను సాగు చేస్తేనే మంచి ఫలితా లు వస్తాయని సూచిస్తున్నారు. రైతులు స్వయంగా పత్తి పంటను సాగు చేసిన అనుభవంతోనే ముందుకు సాగుతున్నారు. తొలకరి వర్షాలకే పత్తి పంటను విత్తుతే చీడ పీడల నుంచి తట్టుకుని అధిక దిగుబడులు వస్తాయని పేర్కొంటున్నారు. వాణిజ్య పంటగా పత్తి పంటతో అప్పులు తీరే అవకాశం ఉందని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒక ఏడాది నష్టం వచ్చిన మరో ఏడాది ఆదుకోకపోతుందా అనే భావనతో పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు భాగానే ఉన్న పెట్టుబడి ఖర్చులు మరింతగా పెరిగి పోవడంతో లాభాలు అంతంత మాత్రంగానే వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లా సాగు భూమి విస్తీర్ణం 5 లక్ష ల 71 వేల ఎకరాలు కాగా ఈ సారి 3లక్షల 95వేల 200 ఎకరాలలో పత్తిపంట సాగయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ పంటల సాగుకు వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేశారు. గతేడా కంటే ఈ ఏడాది సాగు విస్తీర్ణం గణనీయం గా పెరుగనుంది. మూడు నాలుగేళ్లుగా విస్తీర్ణం తగ్గినా గత ఏడాది ధరలు పుంజుకోవడంతో ఈసారి సాగుపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.

## కవిత్వం

### అమరావతి

అఖిలాంధ్రుల కలల తీరం
అమరావతి
సాక్షత్తూ అమరేశ్వరుని ధామం
అమరావతి
మహాయానం ప్రబలిన
బౌద్ధభూమి
అమరావతి
మాతృభూమి పరిరక్షణలో
అమరత్వం
పొందిన వీరుల్ని కన్న
అమరభూమి
అమరావతి
పర్లాకిమిడి నుండి లేపాక్షి దాకా
ఆంధ్రులకు
అసలైన కూడలి అమరావతి
సర్వాంగసుందరంగా
నిర్మాణంలో
ఉన్న అద్భుతం అమరావతి
కృష్ణానదీ అలల పొరుషాన్ని
అద్దుకున్న
రోషాలనేల అమరావతి
నాడు స్వధర్మ పరిరక్షణకు
కత్తులు
బరిసెలు కదం తొక్కిన
అమరావతి
నేడు సర్వజన హితార్థనికై
ఊరువాడా
ఉప్పెనలా కదిలిన అమరావతి
అఖిలాంధ్రుల స్ఫూర్తిప్రధాత
ఎప్పటికీ
అమరావతే.. !!

భీమవరపు పురుషోత్తమ్
SBI Innispet branch
Rajahmundry
Cell:9949800253

# రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే తక్షణ కర్తవ్యం


### కూటమి ప్రభుత్వంతో ముందుకు సాగాల్సిందే

### మంత్రి పదవుల విషయంలో పట్టువిడుపులు ఉండాల్సిందే

### కత్తిమీద సాములా చంద్రబాబు నాయుడు పరిస్థితి

అమరావతి, జూన్6 (ప్రజామంటలు): రాష్ట్రంలో టిడిపి కూటమి అతికొద్ది రోజుల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంతో పాటు, అప్పులను తేర్చడం కూడా అంతే కష్టం కానుంది. దీనికితోడు ఇప్పుడు ఉమ్మడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. ప్రభుత్వంలో జనసేన,

బిజెపిలు భాగస్వామిగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం, మంత్రి పదవులను కేటాయించడం కత్తిమీద సాములాంటిదే. టిడిపిలో ఉన్న కొందరిని పక్కన పెడితే తప్ప బిజెపి, జనసేనలకు పదవులు ఇవ్వడం కుదరదు. అలాగే టిడిపిలో ఉన్న వారు కూడా చంద్రబాబు తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి నడుచుకుంటేనే ఎపిలో నిర్ణయాలు సక్రమంగా ఉంటాయి. సిఎంగ ఆచంద్రబాబు ప్రమాణ స్వీకారం చేనున్న సందర్భంగా మంత్రివర్గంలో స్థానం కోసం ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. టిడిపి, జనసేన, బిజెపి సభ్యులతో ఉమ్మడిగా క్యాబినెట్ ఏర్పాటవుతుందనే చర్చ జరుగుతోంది. మంత్రులుగా 25 మందికి అవకాశం ఉంది. వీటిలో పార్టీల వారీగా ఎన్ని అనేది తేలాల్సి ఉంది. సమర్థుడైన వ్యక్తిని స్పీకర్‌గా ఎంచుకోవాల్సి ఉంటుంది. గతంలో ఉమ్మడి ఎపిలో స్పీకర్‌గా పనిచేసిన అనుభవం జనసేన ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌కు ఉంది. ఆయన కూడా మంత్రి పదవి రేసులో ఉన్నారు. టిడిపి నుంచి మాజీమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు పేరు మాత్రం మొదటి వరుసలో ఉంది. ఆయనకు గతంలో లానే ఆర్థిక, న్యాయ శాఖలు అప్పగించే అవకాశం ఉంది. 2019 నుండి 2024 వరకూ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులుగా కీలకపాత్ర పోషించిన వారికి తొలి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఉమ్మడి జిల్లాల వారీగా చూసుకుంటే శ్రీకాకుళం జిల్లా నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇద్దరిలో ఒకరికి ఇచ్చే అవకాశం ఉంది. విజయనగరం నుంచి మాజీ మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, కె మురళీమోహన్, ఆర్‌విఎస్‌కెకె రంగరావు, అదితి గజపతిరాజు ఆశిస్తున్నట్లు తెలిసింది. విశాఖపట్నం నుంచి వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావుకు అవకాశం ఉంటుందని అంటున్నారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, వేగుళ్ల జోగేశ్వరరావు రేసులో ఉన్నారు. పశ్చిమ గోదావరి నుంచి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, ఉమ్మడి కృష్ణా నుంచి కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారధి లో ఇద్దరిలో ఒకరికి, గద్దె రామ్మోహన్‌రావు, బొండా ఉమామహేశ్వర రావు, మైలవరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పోటీపడుతున్నారు. గుంటూరు నుంచి రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళ్లిపాళ్ల నరేంద్ర, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మహిళా కోటాలో గుంటూరు పశ్చిమ నుండి భారీ మెజార్టీతో గెలిచిన గల్లా మాధవి రేసులో ఉన్నారు. ప్రకాశం నుంచి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కొండెపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో బాల వీరాంజనేయస్వామి గత అసెంబ్లీలో తన వాణిని వినిపించారు. నెల్లూరు జిల్లా నుంచి మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, పి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల పేర్లు రేసులో ఉన్నాయి. ఈ జిల్లాకు రెండు మంత్రి పదవులు ఖాయంగా దక్కుతాయని చెబుతున్నారు. కడప జిల్లా నుంచి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, కర్నూలు జిల్లా నుంచి టిజి భరత్, మైనార్టీ కోటాలో ఎన్‌ఎండి ఫరూక్, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పేర్లు వినిపిస్తున్నాయి. అనంతపురం జిల్లా నుంచి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత రేసులో ఉన్నారు. చిత్తూరు నుంచి పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్‌నాథ్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. పిఠాపురం సీటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు త్యాగం చేసిన వర్మకు ఎమ్మెల్సీ ఇచ్చే అవకాశం ఉంది. కూటమిలో మిత్రపక్షాలైన జనసేన, బిజెపి పార్టీల నుంచి కూడా మంత్రి పదవులు కోరుతున్న ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. జనసేన నుంచి తెనాలి నుంచి గెలిచిన ఆ పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, అనకాపల్లి నుంచి గెలిచిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్, రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్ పేర్లు వినిపిస్తున్నాయి. బిజెపి నుంచి విజయవాడ పశ్చిమ నుంచి గెలిచిన సుజనా చౌదరి, అనంతపురం జిల్లా ధర్మవరం నుంచి గెలిచిన సత్యకుమార్, జమ్మలమడుగు నుంచి గెలిచిన ఆదినారాయణ రెడ్డి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, విశాఖపట్నం ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్లు వినిపిస్తున్నాయి. యితే జిల్లాల వారీగా కాకుండా అనుభవం, అర్హతలను బట్టి మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొందరిని నిర్దయగా పక్కన పెట్టాల్సి ఉంటుంది. ఎపి పునర్నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాల్సి ఉన్న క్రమంలో మంత్రి పదవులు పెద్దగా పట్టింపు కారాదు.



## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

బుగ్గారం జూన్ 06 (ప్రజామంటలు):




బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బుగ్గారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుగ్గారం గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య తో పాటు విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు జోగినపల్లి సరిత, పెద్దన వేణి మనిషా, ఏపీఎం మోహన్ దాస్, పంచాయతీ కార్యదర్శి అక్బర్ , సి ఆర్ పి పురుషోత్తం ఉపాధ్యాయులు రవి ప్రసాద్, లచ్చయ్య, సత్యనారాయణ, అశోక్, రత్నం ,వేణు జయప్రద, కృష్ణవేణి, శ్రీధర్, ప్రకాష్, శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆన్లైన్ సెమినార్

### కేరళ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అజయ్ కుమార్

జగిత్యాల జూన్ 06 (ప్రజామంటలు):



స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యా ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల లక్షెట్టిపేట, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ ఆదిలాబాద్ వృక్ష శాస్త్ర విభాగము, విద్యా విభాగం, గ్రీన్ ఆడిట్ సెల్ మరియు జాతీయ సేవా పథకము ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆన్లైన్ సెమినార్ నిర్వహించడం జరిగింది. దీనికి కన్వీనర్ గా డాక్టర్ పడాల తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్, వృక్ష శాస్త్ర విభాగము ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల జగిత్యాల మరియు కోఆర్డినేటర్ ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం, విద్యా విభాగము ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లక్షెట్టిపేట వ్యవహరించారు. దీనికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్ రౌతు రాధాకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ వృక్షశాస్త్ర విభాగాధిపతి ఎస్ కే ఎన్ ఆర్ హాట్ అండ్ సైన్స్ కళాశాల జగిత్యాల వ్యవహరించారు. దీనికి సహ అధ్యక్షులుగా డాక్టర్ జి చంద్రయ్య వృక్షశాస్త్ర విభాగాధిపతి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వివరించగా, ప్రిన్సిపల్ డాక్టర్ వై. సత్యనారాయణ మాట్లాడుతూ.... మహిళ డిగ్రీ కళాశాల ఇది 25వ జాతీయస్థాయి వేబినారు అని, ప్రకృతి పట్ల, జీవవైవిధ్య%శీ% పట్ల, పరిసరాల పట్ల పర్యావరణం పట్ల అవగాహన కోసం అనేక ఆన్లైన్ సెమినార్లు నిర్వహించడం వృక్ష శాస్త్ర విభాగాన్ని అభినందించారు. ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్సెన్షన్స్ కళాశాల, నోడల్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అరిగెల అశోక్ మాట్లాడుతూ.... సుస్థిరమైన పర్యావరణం కోసం పేర్కొన్నారు. డాక్టర్ జై కిషన్ ఓజా ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లక్షెట్టిపేట మాట్లాడుతూ.... రాష్ట్రస్థాయిలో గ్రీన్ ఛాంపియన్ అవార్డు పొందడం చాలా ఆనందంగా ఉందని దీని వెనుక ప్రతి ఒక్క అధ్యాపకుడి కృషి ఉందని, విద్యార్థులందరూ భాగస్వామ్యం అయ్యారని పర్యావరణం పచ్చదనం కోసం ప్రతి ఒక్కరు గా పని చేయాలని పేర్కొన్నారు. డాక్టర్ అచ్చి శ్రీనివాస్ ప్రిన్సిపల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సైన్స్, ఆదిలాబాద్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణం కోసం అన్ని దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని అందులో భారతదేశం ముందంజలో ఉండాలని వారు పేర్కొన్నారు. అనంతరం కేరళ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అజయ్ కుమార్ కీలక ఉపన్యాసం చేస్తూ రెండు గంటల పాటు పర్యావరణం కోసం పచ్చదనం కోసం ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం ప్రజలు అనాది కాలము నుంచి వేద కాలు నుంచి ఇప్పటివరకు ఏ విధంగా సంరక్షిస్తూ వచ్చారని పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ జ్యోత్స్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంగ్లీష్ కోఆర్డినేట్ చేశారు, డాక్టర్ కుమార్ స్వామి, డాక్టర్ ఒడిటి వినయ్ కుమార్, డాక్టర్ జాడీ ఇందు, మహమ్మద్ అష్రాఫ్ అలీ డాక్టర్ పి. శ్రీనివాస్, డాక్టర్ బి సంధ్యారాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ బాటని కి నోట్ స్పీకర్ను పరిచయం చేశారు. వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, రీసెర్చ్ కాలర్లు, టీచర్లు వివిధ కళాశాలల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

జగిత్యాల జూన్ 06 (ప్రజామంటలు):



జగిత్యాల మున్నూరు కాపు సంఘం 2024 బి27 మూడు సంవత్సరాల కాల పరిమితికి జగిత్యాల మున్నూరు కాపు ఎన్నికల షెడ్యూల్ గురువారం విడుదల చేశారు. ఈనెల 6 నుండి 15వ తేదీ వరకు ఓటర్ నమోదు కార్యక్రమం 17న ఓటర్ లిస్టు విడుదల 18వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు స్వీకరించబడునని తుది ఓటరు జాబితా ప్రకటన ఈనెల 22న విడుదల చేయబడును అని అదేవిధంగా ఈ నెల 23 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగునని ఈనెల 26న నామినేషన్ల పరిశీలన 29వ తేదీన ఉపసంహరణ మధ్యాహ్నం మూడు గంటల వరకేనని పోటీలో ఉన్న అభ్యర్థులకు 30వ తేదీన గుర్తుల కేటాయింపు, పోలింగ్ మరియు లెక్కింపు ఫలితాల ప్రకటన జూలై 14వ తేదీన జరుగునని ఎన్నికల అధికారి బైరం హరికిరణ్ తెలిపారు.

## నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మొదటి రౌండ్ అప్డేట్. .




7,670 ఓట్లతో ఆధిక్యం లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న. కాంగ్రెస్ 36210 (తీన్మార్ మల్లన్న), బీఆర్ఎస్ – 28540 (రాకేష్ రెడ్డి), బీజేపీ – 11395 – (ప్రేమెందర్ రెడ్డి), స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్ %–% 9019, చెల్లిన ఓట్లు – 88,369 కాగా చెల్లని ఓట్లు – 7,728. ఉదయం 9 గం. వరకు రెండో రౌండ్ ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బిల్లా యాదగిరి

వేలేర్ జూన్ 06 (ప్రజామంటలు):



వేలేరు మండల కేంద్రానికి చెందిన గుండు లక్ష్మీ ఇటీవల మరణించడం జరిగింది. ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి సహాయంగా 50 కేజీల బియ్యన్ని అందించిన మాజీ కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి ఈ కారక్రమంలో శేంకర్, చంద్రమాళి, సునిల్, సాంబరాజు, శ్రావణ్, రాకేష్, శ్రీకాంత్, అఖిల్, వేంకటయ్య, రాజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ల నిర్లక్ష్యం వల్లే భారీగా నిధుల దుర్వినియోగం

**జిల్లా పంచాయతీలో అడ్డగోలుగా అధికార దుర్వినియోగం - చట్టాల ఉల్లంఘన**

**పన్నెండు మంది అధికారులతో సహా ఇద్దరు కార్యదర్శుల పై లోకాయుక్త కు పిర్యాదు**

**నిఘా విభాగం అధికారులతో పునర్విచారణ జరిపించాలని కోరిన చుక్క గంగారెడ్డి**

**బుగ్గారం జిపి పాలక వర్గంపై చర్యలు తీసుకోవాలని విన్నపం**

బుగ్గారం జూన్ 06 (ప్రజామంటలు):




ప్రజా పిర్యాదులపై జిల్లా కలెక్టర్ లు సకాలంలో సరైన చర్యలు చేపట్టక, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే గ్రామ పంచాయతీలలో నిధుల దుర్వినియోగం భారీగా జరిగిపోయిందని జగిత్యాల జిల్లా బుగ్గారం కు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు, ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి ఆరోపించారు. ఆయన చేసిన పిర్యాదులపై హైదారాబాద్ లోని లోకాయుక్త (కోర్టు) లో గురువారం విచారణ జరిగింది. బుగ్గారం గ్రామ పంచాయతీలో జరిగిన భారీ నిధుల దుర్వినియోగంలో బాధ్యులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని ఆయన లోకాయుక్త ను కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి బాధ్యతలను, అధికారాన్ని కూడా దుర్వినియోగం చేసి, చట్టాలను కూడా ఉల్లంఘించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, కఠినంగా శిక్షించాలని చుక్క గంగారెడ్డి లోకాయుక్త కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. దుర్వినియోగం నుండి రికవరీ అయిన సొమ్మును కూడా అధికారులు లెక్కల్లో సరిగా చూపెట్టలేదన్నారు. లక్షల్లో రికవరీ సొమ్మును రికార్డులలో నమోదు చేయకుండా దాచి ఉంచారని ఆయన ఆరోపించారు. అనేక పిర్యాదులతో పాటు 2022 సెప్టెంబర్ 21న లోకాయుక్త కు కూడా పిర్యాదులు చేయగా జిల్లా పంచాయతీ అధికారి నామ మాత్రంగా గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా ను, సర్పంచ్ మూల సుమలత ను చివరి దశలో అనగా గత 2024 జనవరి మాసంలో సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని ఆయన తెలిపారు. తదుపరి ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఆధారాలతో సహా మేము చేసిన పిర్యాదులపై కూడా సరైన విధంగా విచారణ చేపట్టక పోవడం చాలా బాధాకరంగా, చాలా అనుమానాస్పదంగా ఉందన్నారు. రాజకీయ ఒత్తిళ్లు, అవినీతి %–% అక్రమాల వల్లే ఇలా జరిగి ఉంటుందని గ్రామ ప్రజలు ముక్త కంఠంతో ఆరోపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మేము ఎన్ని పిర్యాదులు చేసినా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు సరైన విధంగా స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా నిర్లక్యంగా వ్యవహరించారని, మా పిర్యాదులు సరిగా పట్టించుకోలేదన్నారు. అందుకే లోకాయుక్త ను ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారులుగా పనిచేసిన వేముల శేఖర్, ప్రభాకర్, హరి కిషన్, నరేష్ లతో పాటు ప్రస్తుత డిపిఓ దేవరాజ్ కూడా అన్నీ విషయాలు తెలిసినా, నిధులు భారీగా దుర్వినియోగం అయ్యాయని ఆధారాలు లభించినా%ా% కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా, విధుల్లో, వారి బాధ్యతల్లో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగం ఋజువు అయినప్పటికీ వీరంతా వారి – వారి పాలనా సమయంలో చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అధికారులంతా చట్టాలను ఉల్లంఘించారని, వారి వృత్తి ధర్మాన్ని, అత్యంత విలువైన వారి విధులను, బాధ్యతలను కూడా దుర్వినియోగం చేశారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల, మెట్ పల్లి – డీఎల్ పీవోలు కనక దుర్గ, శ్రీనివాస్ లు వేర్వేరు గా నిధుల దుర్వినియోగం పై ఉన్నతాధికారుల ఆదేశాలతో రెండు సార్లు తూ.. తూ%ా% మంత్రంగా విచారణ చేపట్టారని అన్నారు. పారదర్శకంగా క్షేత్ర స్థాయిలో.. ప్రజల్లో%ా% సరైన విచారణ జరుపలేదన్నారు. దుర్వినియోగానికి పాల్పడ్డ పాలకులతో కుమ్మక్కై వారికే కొమ్ము కాశారని, వాస్తవాలు వెలుగులోకి వచ్చినప్పటికీనీ%ా% నిధుల దుర్వినియోగాన్ని, వాస్తవాలను పూర్తిగా కప్పి పుచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ విచారణకు భిన్నంగా తప్పుడు విచారణ నివేదికలు అందజేసి ఉన్నతాధికారులను నమ్మించి, తప్పు దోవ పట్టించారని పేర్కొన్నారు. వారి వృత్తి ధర్మాన్ని, అత్యంత విలువైన వారి విధులను, బాధ్యతలను కూడా దుర్వినియోగం చేశారన్నారు. మిషన్ భగీరథ లో పని చేస్తున్న ఆర్ డబ్లూ ఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ వివేక్ అలియాస్ వివేకానంద కూడా బుగ్గారంలో చేయని పనులకు కూడా పనులు చేసినట్లు, బిల్లులు చెల్లించిన పురాతన పనులనే మళ్ళీ రికార్డులలో చూపెట్టి కొత్తగా పనులు చేసినట్లు తప్పుడు రికార్డులు, దొంగ రికార్డులు సృష్టించారని ఆరోపించారు. పంచాయతీ పాలక వర్గానికి అనుకూలంగా ఇష్టమొచ్చినట్లు రికార్డులను తయారు చేసి అందజేస్తూ నిధుల దుర్వినియోగానికి, దోపిడీకి సహకరించారని వివరించారు. బుగ్గారం మండలంలోని వివిధ గ్రామాలతో పాటు ధర్మపురి నియోజక వర్గంలోని అనేక గ్రామాలలో కూడా తప్పుడు రికార్డులు, దొంగ రికార్డులు అందజేసి భారీగా నిధుల దుర్వినియోగానికి సహకరించారనే ఆరోపణలు కూడా వివేక్ అలియాస్ వివేకానంద పై కో %–% కొల్లలుగా ఉన్నాయన్నారు. సరైన విచారణ జరిపిస్తే కోట్లాది రూపాయల దుర్వినియోగం బయటపడే అవకాశం ఉందన్నారు. జిపిపై ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాల్సిన బుగ్గారం మండల పంచాయతీ అధికారి అఫ్జల్ తన విధులను, అత్యంత విలువైన తన అధికారాన్ని దుర్వినియోగం చేసి, చట్టాలను ఉల్లంఘించి, ఈ %–% పంచాయతీ ఆపరేటర్ జీతం పేరును సాకుగా వాడుకొని బుగ్గారం జిపితో పాటు మండలంలోని మరో పది గ్రామ పంచాయతీల నుండి సుమారు రూ.22 లక్షలకు పైగా నిధులు తన ఖాతాల్లోకి మల్లించుకొని భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా జిల్లా పంచాయతీ అధికారి, మండల పంచాయతీ అధికారి కార్యాలయాల్లోని ప్రజా సమాచార అధికారులు, అప్పిలేట్ అధికారులు సమాచార హక్కు చట్టం -2005 ను కూడా ఉల్లంఘించారని వివరించారు. సమాచార కమీషన్ జారీ చేసిన 18 ఫిర్యాదులపై ఆర్డర్లను, మరో 60 వరకు ఆర్టీఐ దరఖాస్తులను, అప్పీల్లను కూడా బే-ఖాతరు చేశారన్నారు. ఏండ్లు గడుస్తున్నా నేటికీ కోరిన సమాచారం ఇవ్వడం లేదన్నారు. గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా బుగ్గారం జి.పి.లో భారీగా నిధుల దుర్వినియోగం చేయడమే కాకుండా, జి.పి.లో రికార్డులు కూడా దొరుకకుండా మాయం చేసి ఏండ్లు గడుస్తున్నా అధికారులు, ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అనేక పిర్యాదుల మేరకు కేవలం నామ మాత్రంగా సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు తప్ప%ా%. మహబూబ్ పాషా నుండి నేటికీ రికార్డులు స్వాధీనం చేసుకోలేదన్నారు. లక్షల్లో ఉన్న దుర్వినియోగం సొమ్ము కూడా నేటికీ రికవరీ చేయలేదన్నారు. రెండో పంచాయతీ కార్యదర్శి నరేందర్ కూడా నిధుల దుర్వినియోగానికి పాల్పడి సుమారు రూ. 70 వేల వరకు రికవరీ కూడా చెల్లించాడన్నారు. మరిన్ని నిధులు కూడా ఆయన నుండి రికవరీ కావలసి ఉందని తెలిసిందన్నారు. బుగ్గారం జి.పి.లో ఆయన అనేక అవినీతి -అక్రమాలకు పాల్పడ్డారని, పాలక వర్గం చేసిన భారీ నిధుల దుర్వినియోగం లో కూడా ఆయన పాత్ర అత్యంత కీలకంగా ఉందన్నారు. అయినా అధికారులు కార్యదర్శి నరేందర్ పై నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోషనీయం అన్నారు. బుగ్గారం గ్రామ సర్పంచ్ మూల సుమలత, ఆమె భర్త మూల శ్రీనివాస్ గౌడ్ లతో పాటు ఉప సర్పంచ్, పాలక వర్గంలోని కొందరు వార్డ్ సభ్యులు కుమ్మక్కై మూకుమ్మడిగా భారీ గా నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. సుమారు కోటి రూపాయలకు పైగానే నిధులు దుర్వినియోగం జరిగి ఉంటాయని గ్రామ ప్రజలు అనేక అనుమానాలను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి అనేక సందర్భాలను బట్టి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు మేము లిఖిత పూర్వకంగా ఆధారాలతో సహా పిర్యాదులు చేసి, పత్రికా ప్రకటనలు కూడా జారీ చేయడం జరిగిందన్నారు. అయినా అధికారులు, ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని తెలిపారు. వీటన్నిటికీ కారణం రాజకీయ ఒత్తిళ్లతో పాటు భారీ మొత్తంలో అవినీతి %–% అక్రమాలు కూడా జరిగి ఉండొచ్చని మాకు అనుమానంగా ఉందన్నారు. నేటితో నాలుగు పర్యాయాలు తమరి సన్నిధికి అందజేసిన మా పిర్యాదు లను, ఆధారాలను పరిగణనలోకి తీసుకొని వీటన్నింటిపై ప్రత్యేక నిఘా విభాగం ఉన్నతాధికారులచే తగు విచారణ జరిపించాలని చుక్క గంగారెడ్డి గురువారం లోకాయుక్త ను కోరారు.

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ఐదుగురు జిల్లా పంచాయతీ అధికారులు, ఇద్దరు డివిజనల్ పంచాయతీ అధికారులు, జిల్లా కలెక్టరేట్, జిల్లా పంచాయతీ ఆఫీస్, మండల పంచాయతీ కార్యాలయాల పౌర సమాచార అధికారులపై, అప్పిలేట్ అధికారులపై, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎ.ఇ. వివేక్, ఎంపీఓ అఫ్జల్, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ పాషా, నరేందర్ లపై, సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక వర్గంలోని వార్డు సభ్యుల పై, నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన ఇతర వ్యక్తు లంద రిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శిక్షించాలని ఆయన లోకాయుక్త ను కోరారు. అలాగే దుర్వినియోగం అయిన బుగ్గారం గ్రామపంచాయతీ నిధులన్నీ రికవరీ చేయించి ప్రజా సొమ్మును కాపాడాలని చుక్క గంగారెడ్డి గురువారం లోకాయుక్త కు లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

### ఎంపీ కడియం కావ్య కి శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు

వేలేర్ జూన్ 06 (ప్రజామంటలు):

వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో అఖండ విజయం సాధించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు వెలువెత్తుతున్నాయి. ఎంపీ కడియం కావ్య గారికి శుభాకాంక్షలు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివాస్తున్నారు. హన్మకొండ లోని ఎమ్మెల్యే గారి నివాసం వద్ద పండగ వాతావరణం నెలకొని ఉంది. జై కాంగ్రెస్... జై కడియం కావ్య నినాదాలతో కాంగ్రెస్ కార్యకర్తలు సందడి చేస్తున్నారు. ఎంపీ కడియం కావ్య గారిని, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



**సౌదీ అరేబియాలో ఉరి వేసుకుని మల్లాపూర్ మండలం వేంపల్లి వాసి ఆత్మహత్య. గత 20 సంవత్సరాలుగా గల్ఫ్ దేశం వెళుతున్న చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు.**



## తాగుడుకు బానిసై అప్పులు కట్టలేక వ్యక్తి ఆత్మహత్య

మల్లాపూర్ జూన్ 06 (ప్రజామంటలు):



రాఘవపేట గ్రామానికి చెందిన ఆలకుంట ప్రవీణ్ తండ్రి ముత్తన్న, 19 సంవత్సరాలు వడ్డెర కులానికి చెందిన రాఘవపేట అనునతడు గత ఆర్నెల్ల కింద గల్ఫ్ దేశమైన దుబాయ్ నుండి తిరిగి వచ్చి ప్రస్తుతం ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు అప్పటి నుండి డబ్బులు లేక తాగుడుకు బానిస అయి అప్పులు కట్టలేక బాధ పడుతూ జీవితం మీద విరక్తి చెంది బుధవారం రాత్రి 9:30 గంటలకు ఇంట్లో ఎవరి లేనిది గమనించి పురుగుల మందు తాగగా బంధువులు హాస్పిటల్ కి తరలించగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 01:00 గంటలకు మృతి చెందినాడని అతని తండ్రి ఆలకుంట రాజలింగు సమాచారం మేరకు కేసు నమోదు చేయనైనది ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి**

**నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



జగిత్యాల జూన్ 06 (ప్రజామంటలు): జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరుగకుండా, గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా కట్టు దిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, రేపు జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నా పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తి స్థాయిలో మూసివేయాలని సీఎస్ సూచించారు. స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు. వానాకాలం పంట సీజన్ ప్రారంభమవు తుందని, రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పట్టిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకిలి విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వానా కాలం ప్రారంభమవు తున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు. పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో, ఎక్కడ నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని, సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతు లయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20 రోజులలో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని , ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటినీ సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితి గతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయక బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ%%. గ్రామీణ ప్రాంతంలోని 1,99,599 గృహాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా కు టీమ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, అదనపు ఎస్పీ వినోద్ కుమార్, వివిధ శాఖల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రక్షాళన దిశగా బిజెపి

## పార్టీ అధ్యక్షుడు నడ్డాను తప్పించే యత్నం

### కొత్త అధ్యక్షుడి రేసులో శివరాజ్‌సింగ్ చౌహాన్?

న్యూఢిల్లీ,మే6 (ప్రజామంటలు): లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి అనుకున్న మేర ఫలితాలు రాకపోవడంతో పార్టీని ప్రక్షాళన చేసే దిశగా ఆలోచన చేస్తోంది. ఇప్పటికే పార్టీ అద్యక్షుడు నడ్డ పదవీకాలం ముగిసింది. ఎన్నికల ముందు అధ్యక్షుడి పదవీకాలాన్ని పొడిగించారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడి మార్పు తథ్యమంటూ చర్చ లేచింది.ఇందులో భాగంగా బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను తప్పించి ఆ స్థానంలో మరో సీనియర్ నేతకు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. పార్టీకి విధేయంగా ఉన్న సీనియర్ నేతలకు అవకాశం ఇచ్చే సూచనలు ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ కాలం సిఎంగా పని చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ఆయన్నే పార్టీ అధ్యక్ష పదవి వరించనున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ విజయం సాధించింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఘన విజయం సాధించి రాష్ట్రంలో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ అధిష్టానం కొన్ని నెలల క్రితం శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించింది. నూతన ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ నియమితులయ్యారు. అయితే చౌహాన్ బీజేపీ సీఎంగా16 ఏళ్లకుపైగా పనిచేశారు. ఆయన్ని సీఎం పదవి నుంచి తొలగించినప్పటి నుంచి కొంత అసంతృప్తితో ఉన్నారు. తాజా ఎన్నికల్లో ఆయన ఎంపిగా గెలిచారు. దీంతో ఆయన్ని అధిష్టానం ఢిల్లీకి పిలిపించడంతో అధ్యక్ష పదవి ఆయన్ని వరించబోతోందనే చర్చ నడుస్తోంది. ఆయనతో పాటు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని సైతం అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో విదిషా నుంచి పోటీ చేసిన చౌహాన్ సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 8,21,408 మెజారిటీతో గెలుపొందారు. ఆయనకు11,16,460 ఓట్లు రాగా, రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్ భాను శర్మ 2,95,052 ఓట్లతో సరిపెట్టుకున్నారు.

## చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుస్తున్న అధికారులు

**కొందిరిని మాత్రం అనుమతించని పోలీసులు - సంజయ్, పిఎస్ఆర్, రఘురామిరెడ్డిలకు నో ఎంట్రీ - ఉండవల్లికి రాగానే తిప్పి పంపిన పోలీసులు**

అమరావతి,జూన్6 (ప్రజామంటలు):



జగన్ ప్రభుత్వంలో అధికారం చెలాయించి అక్రమంగా కేసులు పెట్టి వేధించన అధికారులకు టిడిపి షాక్ ఇచ్చింది. చంద్రబాబును కలిసేందుకు వచ్చిన ఆ అధికారులను సెక్యూరిటీ సిబ్బంది వెనక్కి పంపారు. కాబోయే సీఎం చంద్రబాబును కలిసేందుకు యత్నించిన వివాదాస్పద ఐపీఎస్ అధికారులకు అనుమతి నిరాకరించారు. మర్యాదపూర్వక భేటీ పేరుతో రాగా పోలీసులు అడ్డుకున్నారు. చంద్రబాబును కలిసేందుకు సీఐడీ చీఫ్ సంజయ్ యత్నించారు. కరకట్ట గేటు వద్దే కానిస్టేబుళ్లు ఆయన కారును ఆపి వెనక్కి పంపారు. చంద్రబాబుపై అక్రమ కేసుల నమోదులో సంజయ్ కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల ఫలితాలు రాగానే విదేశాలకు వెళ్లేందుకు సెలవు పెట్టారు. అది కూడా రద్దయినట్లు సమాచారం. మర్యాదపూర్వక భేటీ పేరుతో సంజయ్ వచ్చిన విషయాన్ని అధికారులకు గేటు సిబ్బంది చెప్పారు. అనుమతి లేదని చెప్పడంతో ఆయన కారును వెనక్కి పంపారు.ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు గురువారం ఉదయం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకోగా అనుమతి లేదని చెప్పారు. ఎన్నికల విధుల్లో అవకతవకలకు పాల్పడ్డారని ఆయన్ను ఎన్నికల సంఘం తప్పించింది. ఆ తర్వాత అనధికారికంగా కూడా వైకాపా కోసం పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు నివాసానికి వెళ్లే మార్గంలో ప్రధాన గేటు వద్దే కానిస్టేబుళ్లు పీఎస్ఆర్ కారును ఆపారు. లోపలికి అనుమతి లేదని స్పష్టం చేశారు. దీంతో చేసేదేమీ లేక ఆయన వెనుదిరిగారు. మరో సీనియర్ ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డికి అనుమతి నిరాకరించారు. చంద్రబాబును కలిసేందుకు ఫోన్‌లో అధికారులను ఆయన అనుమతి కోరగా తిరస్కరించారు. నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసే సమయంలో రఘురామిరెడ్డి కీలకంగా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో వైకాపాకు విధేయుడిగా ఉన్నారంటూ ఈసీ ఆయనపై కొరడా ఝుళిపించింది. డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని ఆదేశించింది. గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డికీ ఈ పరిస్థితే ఎదురైంది. వైకాపా ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరించారనే విమర్శలు ఆయనపై ఉన్నాయి. చంద్రబాబును కలిసేందుకు వెళ్లగా అనుమతి లేదని గేటు వద్దే పోలీసులు ఆయన కారును ఆపారు. దీంతో వేణుగోపాల్‌రెడ్డి వెనుదిరిగారు. మొత్తంగా గతంలో అతిగా వ్యవహరించిన అధికారుల చిట్టాను దగ్గర పెట్టుకున్న టిడిపి నేతలు చంద్రబాబను కలిసేందుకు రాకుండానే వెనక్కి పంపుతున్నారు. దీంతో వీరికి దిక్కుతోచని స్థితి ఏర్పడింది.



## మహిళ సాధికారత కు అండగా ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా

జగిత్యాల జూన్ 06 (ప్రజామంటలు): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, ఆదయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళ సాధికారత కు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో మహిళ సంఘాలచే తయారు అవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏక రూప దుస్తుల తయారి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు., మహిళలు దుస్తులు ఎలా కుడుతున్నారు, వారి అనుభవాలు,పని తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... మహిళ సంఘాల అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు గా నియమించడం, తద్వారా నాణ్యమైన విద్య ప్రమాణాలు మెరుగు పరచడం, వారి ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులను కల్పించడం అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మహిళ సంఘాల ద్వారా ఏకారుప దుస్తుల తయారీ ని కూడా ఇచ్చి వారికి ఉపాది కల్పించి మహిళ సాధికారతకు కృషి చేస్తుందని, ఇప్పటికె జిల్లాలో మహిళా గ్రామ సంఘాల సభ్యులు చక్కటి కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా మహిళ సంఘాల వారికి, సిబ్బందిని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ని, పలువురు అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి యం. జగన్మోహన్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్ రావు, జిల్లా పంచాయితీ శాఖ అధికారి దేవ రాజ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రెహమాన్, ఎం.పి.డి.ఓ. రమాదేవి, ఎం.ఈ.ఒ. గాయత్రి, ఎం.ఆర్.ఓ. రాం మోహన్, ఎం.పి.ఓ. రవిబాబు, ఏ.పి.ఎం. వి. గంగాధర్, సిసి. బి. రవీందర్, కమిటీ అధ్యక్షురాళ్ళు కవిత, జ్యోతి, యమున పలువురు మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గవర్నర్ జస్టిస్ నజీర్‌తో ఎన్నికల అధికారుల భేటీ

### కొత్తగా ఎన్నికైనా ఎమ్మెల్యేల జాబితా అందచేత

అమరావతి,జూన్6 (ప్రజామంటలు): రాష్ట్ర శాసనసభకు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్ జస్టిస్ నజీర్‌కు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అందచేశారు. ఈ మేరకు మీనా నేతృత్వంలో భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అదనపు సీఈవోలు పి. కోటేశ్వరరావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సంజరు కుమార్, జాయింట్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ రవీందర్ కుమార్ తదితరులు గురువారం రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కలిసారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులుగా జాబితాను అందజేశారు.ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆర్టికల్ 174 ప్రకారం మంత్రివర్గం సిఫార్సు మేరకు ఏపీ శాసనసభను రద్దు చేస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. ఏపీలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. టిడిపి 135, జనసేన 21, బిజెపి 8 అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందాయి. వైకాపా 11 స్థానాల్లో విజయం సాధించింది. దీంతో కొత్త ప్రభుత్వం కొలువుదీరేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



**పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినందున**

**జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల టీఎన్జీవోలు**

జగిత్యాల జూన్ 06 (ప్రజామంటలు): ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మరియు జిల్లా కార్యదర్శి మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, ఐఏఎస్ ని కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి ప్రజలకు ఓటు విలువ తెలియజేస్తూ ఉద్యోగులందరికీ సమయానుకూలంగా తగు సూచనలు చేస్తూ పోలింగ్ శాతం పెరిగేలా చేసి ఎన్నిక ప్రక్రియ సజావుగా జరిగేలా చూసినందుకు జిల్లా కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలయజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, ఐఏఎస్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి లెక్కింపు పూర్తయ్యేంతవరకు అన్ని స్థాయిల ఉద్యోగులు సమన్వయంతో కష్టపడి పనిచేసినందుకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా ముగిసిందని అన్నారు. జిల్లా లోని ఉద్యోగులందరి సమిష్టి కృషి వలననే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ నాయకులు రవి కుమార్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, భాస్కర్, శంకర్, శ్రీనివాస్, అయూబ్, కిరణ్, శ్రీకాంత్, మమత, శైలజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోరం లేక మండల సమావేశం వాయిదా

### రామ కిష్టయ్య సంగన భట్ల

ధర్మపురి జూన్ 06 (ప్రజామంటలు):






ప్రజల, ప్రాంతాల సమస్యల పరిష్కారార్థం నిర్ణీత సమయంలో నిర్వహించాల్సిన నిర్దేశిత మండల సమావేశం కోరం లేక వాయిదా పడింది. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిట్టిబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చిట్టిబాబు, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మినహా ఎంపీటీసీ సభ్యులు వేరెవరూ హాజరు కాని స్థితిలో అనివార్య పరిస్థితుల్లో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ చిట్టిబాబు ప్రకటించారు. స్థానిక సంస్థలలో ఎంపీపీ, జెడ్పీటీసీ, జెడ్పీ పదాధికారుల పదవీ కాలం ముగుస్తున్న క్రమంలో త్వరలో ఎన్నికలు మళ్ళీ రాబోతున్న నేపథ్యంలో సర్వసభ్య సమావేశాలు నామమాత్రంగా జరుగుతున్న మాట వాస్తవం కాగా, సర్పంచుల పదవీకాలం ఇదివరకే ముగియగా, ఎంపీటీసీలు నేటి సమావేశానికి హాజరు కాక పోవడంతో సమావేశం జరుగని స్థితి ఏర్పడింది. ఎంపిడిఓ రవీందర్ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీఓ నరేష్, ఏ ఈ లు ముఖ్రం, మహేష్, సాజిద్, వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కుసుమ, ఐకేపీ ఏపిఎం రమాదేవి, ఏఈఓలు మమత, మానస, తదితరులు మాత్రమే పాల్గొన్నారు.

## గొల్లపల్లి లో బడి బాట కార్యక్రమం



గొల్లపల్లి జూన్ 06 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ ఎస్ గొల్లపల్లి పాఠశాలలో మొదటి రోజున గ్రామ కమిటీ తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచడం కొరకై చర్చించారు. అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులు స్వయం సహాయక సంఘాలు పంచాయతీ కార్యదర్శి మరియు అంగన్వాడీ టీచర్లు బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కందుకూరి గంగారెడ్డి, బోగ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఏసుమణి కమిటీ సభ్యులు స్వయం సహాయక సంఘ సభ్యులు, పంచాయతీ కార్యదర్శిలు ,అంగన్వాడీ టీచర్స్, మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండల బడిబాట కార్యక్రమం

మల్లాపూర్ జూన్ 06 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని మల్లాపూర్, వీవిరావుపేట్, రాఘవపేట్, నడి కూడా ముత్యంపేట్ మొగిలిపేట్, సాతారం, వేంపల్లి దాంరాజు పల్లి సంగెం శ్రీరాంపూర్ మొగిలిపేట్ వాల్గొండ చిట్టాపూర్, గుండంపల్లి, గొర్రెపల్లి, సిరిపూర్, రత్నాపూర్, ఓబులాపూర్, కుస్తాపూర్, రేగుంట, తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. అన్ని గ్రామాల్లో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.... బడి ఈడు పిల్లల్ని అందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించగలరని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు యూనిఫాంలు ఉచితంగా అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టీచర్స్ పాల్గొన్నారు.

